# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 249, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -07 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## మన బ్రహ్మోస్ మిస్సైల్ పై ప్రపంచ దేశాల ఆసక్తి



- భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు అతిథిగా విచ్చేస్తున్న ఇండోనేషియా అధ్యక్షుడు
- బ్రహ్మోస్ క్షిపణి కొనుగోలుపై ప్రధాని మోదీతో చర్చించనున్న ఇండోనేషియా అధ్యక్షుడు
- స్వయంప్రతిపత్తితో దిశ మార్చుకుని శత్రు లక్ష్యాన్ని గుర్తించి నాశనం చేయగల క్షిపణి బ్రహ్మోస్

## మహాకుంభ్ ప్రయాగ్‌రాజ్ యుద్ధభూమిగా మారుతుంది..
## ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపులు



న్యూఢిల్లీ : సిక్కు వేర్పాటువాద నాయకుడు, ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు. జనవరి 13 నుంచి ప్రారంభమయ్యే మహా కుంభమేళా ను అడ్డుకుంటామని హెచ్చరించాడు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరగనున్న ఈ మహాకుంభ మేళాపై దాడులు చేసి భగ్నం చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడు. ఈ మేరకు హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా 'చలో ప్రయాగ్‌రాజ్' కు పిలుపునిచ్చాడు. లఖ్‌నవూ, ప్రయాగ్‌రాజ్‌లోని విమానాశ్రయాల్లో మిగతా..2లో

## ప్రయాణికులకు గుడ్ న్యూస్..
## సంక్రాంతికి ముందే రోడ్డెక్కిన ఎలక్ట్రిక్ బస్సులు..



హైదరాబాద్ : తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది.. మరికొన్ని ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కాయి.. తాజాగా 50 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది. హనుమకొండ హయగ్రీవ గ్రౌండ్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ జెండా ఊపి ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు సర్వీసులను ప్రారంభించారు. అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు బస్సులో కొంత దూరం ప్రయాణించారు. ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు మిగతా..2లో

# స్వర్ణ కుప్పం విజన్ 2029






### పీపీపీ విధానంతో కుప్పం దశాదిశ మారుస్తాం..

- గత ఐదేళ్ల విధ్వంస పాలనతో కుప్పం అభివృద్ధి నిలిచిపోయింది....
- ఇక అన్ స్టాపబుల్ గా నియోజకవర్గ అభివృద్ధి
- మోడల్ నియోజకవర్గంగా, టూరిజం హబ్ గా మార్చేందుకు నిర్దిష్ట ప్రణాళిక
- యువతకు ఉద్యోగ, ఉపాధి లక్ష్యంగానే అడుగులు
- స్వర్ణ కుప్పం విజన్-2029 డాక్యుమెంట్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కుప్పంలో అభివృద్ధి పరుగులు,
- ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యం
- ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

కుప్పం, : రాష్ట్రానికి ముఖ్యమంత్రిని అయినా కుప్పానికి ఎమ్మెల్యేనే అని, 8 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ఆదరించిన కుప్పం ప్రజల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత పాలకులు కక్షపూరితంగా కుప్పం అభివృద్ధిని అడ్డుకున్నారని,స్వర్ణ కుప్పం విజన్ 2029

## అభిమానుల మృతి... పరిహారం ప్రకటించిన పవన్ కల్యాణ్



2లో

- రాజమహేంద్రవరంలో 'గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్
- ఈ వేడుకలో పాల్గొని తిరిగి ఇంటికి వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదం
- ఈ దుర్ఘటనలో అరవ మణికంఠ, తోకాడ చరణ్ మృత్యువాత
- ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్

## చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం.. రీజనల్ రైలు కూడా అవసరమన్న సీఎం రేవంత్



హైదరాబాద్ : ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. మిగతా..2లో

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ



2లో

- ప్రారంభోత్సవ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్న ప్రధాని మోదీ
- ఈ టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గుతుందన్న ప్రధాని

# సంక్రాంతికి స్వీట్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్

### కొత్త రేషన్ కార్డుల్ని ఈ నెల 26 నుంచి జారీ చేయటం షురూ

- ఏళ్లకు ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీని నిలిపివేసిన ప్రభుత్వాలకు భిన్నంగా..
- రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా కార్డులు ఇవ్వాలని తాజాగా నిర్వహించిన మంత్రివర్గ సమావేశం
- ఇలా దాదాపు12 లక్షలకు పైగా అప్లికేషన్లు ఉన్నాయి
- గ్రామ సభలు..బస్తీ సభలు నిర్వహించి దరఖాస్తుల్ని తీసుకుంటారు
- ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అమలుకు సాధ్యమవుతుంది



హైదరాబాద్ : సంక్రాంతిని పురస్కరించుకొని స్వీట్ న్యూస్ చెప్పారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. ఏళ్లకు ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీని నిలిపివేసిన ప్రభుత్వాలకు భిన్నంగా.. తాము కొత్త రేషన్ కార్డుల్ని జారీ చేయనున్నట్లుగా ప్రకటించారు. ఎంతో కాలంగా తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల్ని జారీ చేయటాన్ని నిలిపివేశారు. దీంతో.. ఇప్పటివరకు రేషన్ కార్డులు లేని వారికి కొత్తగా కార్డులు ఇవ్వాలని తాజాగా నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. సంక్రాంతి నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని చెప్పటం ద్వారా.. ఇప్పటివరకు కార్డులు లేని వారికి మేలు చేస్తుంది. ఈ కొత్త రేషన్ కార్డుల కారణంగా పేదలు.. ఆర్థికంగా వెనుకబడినవారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అమలుకు సాధ్యమవుతుంది.

## భీకర మంచు తుఫాన్.. 7 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ .. వణికిపోతున్న అమెరికా



న్యూయార్క్: అమెరికాపై మంచు తుఫాన్ అటాక్ చేసింది. వింటర్ స్టార్మ్ సుమారు 6 కోట్ల మంది అమెరికన్లపై తీవ్ర ప్రభావం చూపనున్నది. అనేక ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మొత్తం ఏడు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. కాన్సాస్ సిటీపై పెను ప్రభావం పడింది. మిస్సోరీ, కెంటకీ, వర్జీనియా, వెస్ట్ వర్జీనియా, అర్కాన్సాస్, న్యూజెర్సీ రాష్ట్రాల్లోనూ మంచు తుఫాన్ బీభత్సం సృష్టిస్తున్నది. మంచు తుఫాన్‌కు బ్లెయిర్‌గా నామకరణం చేశారు.

## కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్



హైదరాబాద్ : గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్ పార్టీకి రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారం. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది.

# కొక్కొరొక్కో... సంక్రాంతి పందేనికి వేళయింది !

- గోదావరి జిల్లాలలో హొటళ్ళు అడ్వన్స్ బుకింగ్ తో హౌస్ ఫుల్ అయిపోయాయి.
- ఏటా మూడు నాలుగు రోజుల పాటు సాగే ఈ కోడి పందేలు పల్లె సీమలకు కొత్త కళ
- ఈసారి కోడి పందేలు
- కోట్ల రూపాయలతో సాగుతున్నాయి
- ఆరేడు నెలల బట్టి కూడా సంక్రాంతి కోడిని పందెం కోడిని రెడీ
- గెలిచిన కోడి అంటే దానికి వచ్చే ఖ్యాతి అపారంగా ఉంటుంది

### మొదటి పెద్ద పండుగ అయిన సంక్రాంతికి కోడికీ భలే లింక్ ఉంది




2లో

ఎప్పటి మాదిరిగానే 2025 వచ్చేసింది. ఈసారి కూడా పల్లెలన్నీ కోడి పందేల కోసం సిద్ధమవుతున్నాయి. ఎటు చూసినా ఆ సందోహం కనిపిస్తోంది. సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. వారం గడిస్తే ఇక ముంగిట్లో పండుగే. దాంతో కోడి పందేలకు అంతా రెడీ అవుతోంది. ఎవరి లెవెల్ వారిది ఎవరి స్థాయి వారిది అన్నట్లుగా గొప్పోళ్ల నుంచి సగటు జనాల వరకూ ఏ బరులు గీస్తున్నారు. కోడి పందేలకు తెర లేపుతున్నారు.

అమరావతి : కోడి కూతతో పల్లెలు లేస్తాయి. గతంలో చూస్తే గడియారాలు కంటే కూడా కోడి కూతకే ఎక్కువ విలువ. ఎన్ని వాచీలు వచ్చినా ఎంత కాలం నడచినా కూడా ఈ రోజుకీ కోడి కూతకే చాలా పల్లెలు లేవడం జరుగుతోంది. అంతలా గ్రా మీణ ప్రాంతాలు కోడితో తొలి పొద్దుకు ముందు నుంచే అను బంధాన్ని పెనవేసుకుంటూ వస్తున్నాయి.

## పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటన



- ఉండిలో హైస్కూలు ఆధునికీకరించిన భవనాల ప్రారంభోత్సవం
- విద్యార్థులతో ముచ్చటించిన మంత్రి
- సీసీ రోడ్డును ప్రారంభించిన లోకేశ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సోమ వారం పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటించారు. జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఉండి హైస్కూలు లో ఆధునికీకరించిన భవనాలను ప్రారంభించిన మంత్రి.. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. చెడు వ్యసనాల జోలికి వెళ్ల కుండా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచిం చారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



### మహాకుంభ్ ప్రయాగ్‌రాజ్ యుద్ధభూమిగా మారుతుంది..

## ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూన్ బెదిరింపులు

మొదటి పేజి తరువాయి

ఖలిస్తానీ, కశ్మీరీ జెండాలను ఎగురవేయాలని ఆయన మద్దతుదారులను కోరాడు. 'మహాకుంభ ప్రయాగ్‌రాజ్ 2025 యుద్ధభూమిగా మారుతుంది' అంటూ తీవ్ర బెదిరింపులకు పాల్పడ్డాడు.కాగా, పన్నూన్ ఇలా బెదిరింపులకు పాల్పడటం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలోనూ అనేక సార్లు ఇలాంటి హెచ్చరికలే చేశాడు. భారత్‌లో సిక్కు వ్యతిరేక అల్లర్లు జరిగి 40 ఏళ్లు కావొస్తున్న సందర్భంగా ఎయిర్ ఇండియా విమానాలపై దాడి జరిగే అవకాశం ఉందని వాటిలో సిక్కులు ప్రయాణించొద్దని, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ మూసివేస్తారని, అయోధ్య రామ మందిరం పునాదుల్ని పెకిలిస్తాం వంటి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని గంగ, యమున, సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగమ ప్రదేశం ప్రయాగ్‌రాజ్ ముస్తాబవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకూ 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. మహా కుంభమేళాకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ కుంభమేళాలో 45 కోట్లమంది భక్తులు పాల్గొని గంగాస్నానం ఆచరిచేం అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనిలో పాల్గొనే భక్తుల సౌకర్యం కోసం 1,60,000 టెంట్లు, 1,50,000 మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. 15,000 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారు. 1,250 కిలోమీటర్ల పైప్‌లైనును సిద్ధం చేస్తున్నారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు, 2 వేల సోలార్ లైట్లు, 3 లక్షల మొక్కలు ఏర్పాటవుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత కెమెరాలు, ఆర్‌ఎఫ్‌ఐడీ రిస్ట్‌బ్యాండ్స్, యాప్ ట్రాకింగ్‌లతో భక్తులను లెక్కిస్తారు.

## ప్రయాణికులకు గుడ్ న్యూస్..
## సంక్రాంతికి ముందే రోడ్డెక్కిన ఎలక్ట్రిక్ బస్సులు..

మొదటి పేజి తరువాయి

అందిస్తున్నట్లు మంత్రులు తెలిపారు. వరంగల్ ప్రాంతానికి మొత్తం 112ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు జరగగా.. మొదటి దశగా ఈరోజు 50 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించినట్లు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ తెలిపారు. సంక్రాంతి లోపు మరో 25 బస్సులు రొడ్డెక్కనున్నాయి.. అనంతరం మిగిలిన బస్సులు కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటి వరకు 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు.. మహిళలు 4350 కోట్ల రూపాయల విలువైన ప్రయాణం ఉచితంగా చేశారన్నారు. అక్యుపేన్సి గతంలో కంటే రెట్టింపు అయిందని.. ఆర్టీసీ ఉద్యోగుల వల్లే ఇది సాధ్యం అవుతుందన్నారు.. తెలంగాణ కోసం కోట్లడిన ఆర్టీసీ ఉద్యోగులు.. నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఆర్టీసీలో కారుణ్య నియామకాలు చేపట్టామని.. 3 వేల ఉద్యోగాలకు నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. వెయ్యి బస్సులు ఎలక్ట్రిక్ రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని.. ఇప్పటికే హైదరాబాద్ , కరీంనగర్ , నిజామాబాద్ లో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ఆర్టీసీ స్వతహాగా మరో 1000 బస్సులు కొనుగోలు చేస్తుందని..గత ప్రభుత్వం ఆర్టీసీ ని నిర్వీర్యం చేసిందని.. మునేసే పరిస్థితి కి తీసుకొచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వంలో అనేక సంస్కరణలు చేస్తూ కార్యక్రమాలు చేపట్టామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్య శ్రీ 5-10 లక్షలు మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, 2 లక్షల రైతు రుణమాఫీ, 40 శాతం డైట్ చార్జీలు పెంచామని.. సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామని మంత్రులు తెలిపారు. 5 వేల కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కడుతున్నామని.. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా 12 వేలు ఇస్తుందని పేర్కొన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని.. గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని మంత్రులు పేర్కొన్నారు. హైదరాబాద్ తరువాత అతి పెద్ద నగరంగా వరంగల్ ను తీర్చిదిద్దుతామని.. ఇప్పటికే ప్రణాళికలు చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాగరాజు , ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి , ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## మన బ్రహ్మోస్ మిస్సైల్ పై ప్రపంచ దేశాల ఆసక్తి

న్యూఢిల్లీ : భారత్ %-% రష్యా కలిసి అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ క్షిపణికి ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ నెలకొంది. ఇప్పటికే ఈ క్షిపణిని ఫిలిప్పీన్స్ కొనుగోలు చేయగా, ఇప్పుడు ఇండోనేషియా, వియత్నాంలు కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నాయి. భారత్‌లోని బ్రహ్మపుత్ర, రష్యాలోని మోస్క్వా నదుల పేర్లు కలిసి వచ్చేలా ఈ క్షిపణికి బ్రహ్మోస్‌గా నామకరణం చేశారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఈ నెలలో మన దేశంలో పర్యటించనున్నారు. ఈ ఏడాది జనవరి 26న జరగనున్న భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఇండోనేషియా అధ్యక్షుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా భారత అస్త్రం బ్రహ్మోస్ క్షిపణి కొనుగోలుపై కీలక ఒప్పందం చేసుకోనున్నారని వార్తలు వినబడుతున్నాయి. దీనిపై ఒప్పందం కుదిరితే రెండేళ్లలో భారత్ బ్రహ్మోస్ క్షిపణిని ఇండోనేషియాకు అందించనుంది. ప్రస్తుతం భారత్ వద్ద ఉన్న ఈ బ్రహ్మోస్ క్షిపణి అంటే మన శత్రు దేశాలైన చైనా, పాకిస్తాన్‌కు ఒకింత భయమేనని సమాచారం. ఈ క్షిపణి ప్రత్యేకతలు ఏమిటంటే.. అద్భుతమైన వేగం, ధ్వని కంటే మూడు రెట్ల వేగంతో దూసుకుపోతూ, గాలిలో ఉండగానే తన గమనాన్ని సర్దుబాటు చేసుకుంటుంది. లాంచ్ చేసిన తర్వాత తన దిశను సర్దుబాటు చేసుకుంటూ స్వయంప్రతిపత్తితో శత్రువుల లక్ష్యాన్ని గుర్తించి నాశనం చేస్తుంది.

### చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం..
## రీజనల్ రైలు కూడా అవసరమన్న సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉంది. ఎలక్ట్రికల్ వెహికల్ తయారీకి అనుమతి ఇవ్వాలి. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి సహకరించాలని కోరుతున్నాను. మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రీజనల్ రైలు కూడా అవసరం ఉంది. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నా. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలి. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సాకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుంది. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. 1 ట్రిలియన్ ఎకానమీ కాంట్రిబ్యూట్ చేసేందుకు మాకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నాను అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

### భీకర మంచు తుఫాన్.. 7 రాష్ట్రాల్లో ఎమర్జెన్సీ .. వణికిపోతున్న అమెరికా

మొదటి పేజి తరువాయి

సుమారు 30 రాష్ట్రాల్లో ఆ తుఫాన్ ప్రభావం ఉన్నది. బ్లెయిర్ మంచు తుఫాన్ వల్ల.. అధిక స్థాయిలో మంచు, ఐస్, సబ్ జీరో ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి.పోలార్ వొర్టెక్స్ వల్ల విపరీత వాతావరణ పరిస్థితులు ఏర్పడినట్లు వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఆర్కిటిక్ ప్రాంతం నుంచి వీస్తున్న చల్లటి గాలి.. సెంట్రల్ అమెరికాను ప్రస్తుతం వణికిస్తున్నది. ఇప్పటికే వేల సంఖ్యలో విమానాలు ఆలస్యం అవుతున్నాయి. కొన్నింటిని రద్దు కూడా చేశారు. తుఫాన్ వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు జామయ్యాయి. స్కూళ్లను మూసివేశారు. సోమవారం తర్వాత పరిస్థితులు మెరుగయ్యే అవకాశాలు ఉన్నట్లు వెదర్ శాఖ తెలిపింది. కాన్సాస్ సిటీలో 32 ఏళ్ల తర్వాత మళ్లీ భారీ స్థాయిలో మంచు కురిసింది. రానున్న కొన్ని రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరీ దారుణంగా పడిపోనున్నాయి. మైనస్ 10 నుంచి 15 డిగ్రీలకు పడిపోయే ఛాన్సు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కాన్సాస్‌కు ప్రత్యేకంగా అలర్ట్ జారీ చేశారు. ఇండ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దు అన్నారు. ఫిలడెల్ఫియాలో స్కూళ్లు, ప్రభుత్వ ఆఫీసులను మూసివేశారు. మిస్సోరీ, ఇలియనాస్, లూసియానా, కెంటకీ రాష్ట్రాల్లో.. సుమారు రెండు లక్షల ఇండ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. భీకరంగా కురుస్తున్న మంచు, వర్షం వల్ల.. కాన్సాస్ విమానాశ్రయాన్ని మూసివేశారు. మంచు తుఫాన్ ప్రభావం ఉన్న రాష్ట్రాల్లో.. వందల సంఖ్యలో కారు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. మిస్సోరీలో దాదాపు 600 వాహనాలు హైవేపై మంచులో చిక్కుకుపోయాయి. వర్జీనియా రాష్ట్రంలో 135 ప్రమాదాలు జరిగాయి.

## పశ్చిమ గోదావరి జిల్లాలో మంత్రి లోకేశ్ పర్యటన

మొదటి పేజి తరువాయి

"డ్రగ్స్ వద్దు బ్రో.. డ్రగ్స్ వైపు అసలు వెళ్ళకండి. మీరు ఇప్పుడు పదో తరగతి. బాగా చదువుకోండి. మీకు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు బాగా చదివితే, మీ కుటుంబం కూడా బాగుపడుతుంది" అని చెప్పారు. అంతకుముందు శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఆధ్వర్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఏపీఐఐసీ చైర్మన్ శివరామరాజు, టీడీపీ స్థానిక నేతలు మంత్రి లోకేశ్ కు ఉండిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం 108 ఏళ్ల చరిత్ర ఉన్న జడ్పీ హైస్కూలును మంత్రి సందర్శించారు. స్కూలు ఆవరణలో ఆధునికీకరించిన భవనాలను ప్రారంభించి, స్కూలులో సౌకర్యాలపై విద్యార్థులను ఆరా తీశారు. హైస్కూల్ నుంచి రూ.18 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఆపై అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా పెద అమిరం వెళ్ళి దివంగత శ్రీ రతన్ టాటా విగ్రహం ఆవిష్కరించనున్నారు. అనంతరం భీమవరం మండలం చిన అమిరం గ్రామంలోని ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంత్రి ప్రసంగిస్తారు. తర్వాత జువ్వలపాలెం రోడ్డులోని డిప్యూటీ స్పీకర్ శ్రీ కె.రఘురామకృష్ణరాజు నివాసంలో పార్టీ కార్యకర్తలతో మంత్రి లోకేశ్ సమావేశం, అనంతరం భీమవరంలోని నరసయ్య అగ్రహారంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసానికి వెళతారని మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

# స్వర్ణ కుప్పం విజన్ 2029

మొదటి పేజి తరువాయి




టీడీపీ కార్య కర్తలను ఇబ్బందులపాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై కుప్పం అభివృద్ధి అన్ స్టాపబుల్ అని, అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకే స్వర్ణ కుప్పం విజన్ 2029 నిర్ధేశించుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 డాక్యుమెంట్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఆవిష్కరించారు. ఐదేళ్లలో కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి వివరించారు. ముందుగా కుప్పం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని ఎంఎల్‌ఏ లు ఎంపీలు ఘన స్వాగతం పలికారు . 2024 ఎన్నికల తర్వాత నేను 2వ సారి కుప్పం వచ్చాను. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ ఏర్పాటు చేసి దానికి స్పెషల్ ఆఫీసర్ గా యువ ఐఏఎస్ కు బాధ్యతలు అప్పగించా. కుప్పంలో దాదాపు 65 వేల కుటుంబాల వరకూ ఉన్నాయి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకున్నాము. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేస్తాం. కుప్పం నియోజకవర్గంలో పేదరికం లేకుండా ఉండేందుకు ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించి 15 వేల ఉద్యోగాల కల్పన,100 శాతం సోలరైజేషన్, రహదారుల నిర్మాణం, జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, కార్గో ఎయిర్ పోర్టు పూర్తిచేయడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం, 100 శాతం మరుగుదొడ్లు నిర్మాణం, అర్హులకు పెన్షన్లు, దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు పంపిణీ, సూపర్ స్పెషాలిటీ ఏరియా ఆస్పత్రి నిర్మాణం, జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత నీరు, ఎలక్ట్రికల్ సైకిళ్లు పంపిణీ, డ్వాక్రా మహిళలకు ప్రోత్సాహకాలు అందించి కుప్పం నియోజకవర్గాన్ని మోడ్రన్, టూరిజం హబ్ గా తయారు చేయడం వంటి నిర్ధిష్ట ప్రణాళికతో స్వర్ణ కుప్పం విజన్ %-% 2029 రూపొందించామని అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో విధ్వంస పాలన జరిగింది. వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు. ఎవరినీ స్వేచ్ఛగా మాట్లాడనివ్వలేదు. ప్రజలను అణిచివేశారు. వారికి మంచి చేయాలనే ఆలోచన లేదు . రాష్ట్రం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే వైసీపీని ఓడించాలని నేనూ, నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన పిలుపుకు మీరు స్పందించి బ్రహ్మరథం పట్టారు. నేను సుధీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేశాను. పదేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేశాను. రాజకీయాలంటే ఆషామాషీగా తీసుకోకుండా పబ్లిక్ పాలసీ తీసుకొస్తే చరిత్ర తిరగరాయొచ్చుని భావించాను. అదే అమలు చేసి అద్భుత ఫలితాలు సాధించాను. ఒక సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని నిరూపించిన పార్టీ తెలుగుదేశమే. ద్రవిడ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్ దే. దురదృష్టవశాత్తు దేవాలయం లాంటి యూనివర్సిటీలను కూడా రాజకీయ పునరావాస కేంద్రాలుగా వైసీపీ వాడుకుంది. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటాము. నేను నాడు విజన్-2020 అని నినాదం ఇస్తే కొంతమంది హేళన చేశారు. 1995లో నేను సీఎంగా ఉన్నప్పుడు సైబరాబాద్ ప్రాంతమంతా రాళ్లు, రప్పలు. అక్కడ ఐటీని అభివృద్ధి చేసేందుకు హై టెక్ సిటీ నిర్మించాను. ప్రపంచంలోనే ఐటీ సిటీగా హైదరాబాద్ తయారవుతుందని ఆనాడే చెప్పాను. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో నేడు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కష్టపడి పనిచేస్తే సాధించలేనిదేమీ లేదు. మనమంతా సమిష్టిగా పనిచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చు. మహాత్ముడు స్వాతంత్ర్యం సాధించారు. పేద కుటుంబంలో పుట్టిన అంబేద్కర్ రాజ్యాంగం రాశారు. మన తెలుగుబిడ్డ పీవీ. నరసింహారావు ప్రధానిగా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తాము. రాష్ట్రంలో నీటి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. జూన్ లోగా హంద్రీనీవా జలాలను పాలారు వాగుకు తీసుకొస్తా. ఈ వాగుపై చెక్ డ్యామ్ కూడా నిర్మిస్తా. నీటి భద్రత, కరవు నివారణ కోసం గోదావరి నీళ్లను బనకచర్లకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక రూపొందించాం. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చి 150 సేవలు అందించబోతున్నాము. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా .5% గా ఉంది. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అనంతరం ద్రవిడ యూనివర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానమిచ్చి కుప్పం అభివృద్ధికి తీసుకుంటున్న ప్రణాళికలను వివరించారు.

### అభిమానుల మృతి...
## పరిహారం ప్రకటించిన పవన్ కల్యాణ్

అమరావతి : 'గేమ్ ఛేంజర్' ఈవెంట్‌కు హాజరై తిరిగి వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరు అభిమానుల కుటుంబాలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిహారం ప్రకటించారు. జనసేన తరఫున రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఈ ఘటనపై ఆయనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన కాకినాడ-రాజమండ్రి రోడ్డును గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. పాడైపోయిన రోడ్డును కొంతకాలంగా బాగు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుకలో పాల్గొని తిరిగి ఇళ్లకు వెళుతున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ, తోకాడ చరణ్ ప్రమాదవశాత్తు మృతిచెందడం బాధించిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు జనసేనాని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇళ్లకు సురక్షితంగా వెళ్లాలని ఈవెంట్‌లో ఒకటికి రెండుసార్లు తాను చెప్పినట్లు పవన్ గుర్తు చేశారు. ఈ ప్రమాదం తనను ఎంతో బాధించిందన్నారు. జనసేన తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన డిప్యూటీ సీఎం... ప్రభుత్వం తరఫున కూడా తగిన సహాయం అందించే ఏర్పాట్లు చేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. అలాగే ఇక నుంచి పిఠాపురం నియోజకవర్గ పర్యటనలకు ఏడీబీ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ‌ఐ

## సంక్రాంతికి స్వీట్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

సంక్రాంతిని పురస్కరిం చుకొని ఇవ్వాలని డిసైడ్ చేసిన కొత్త రేషన్ కార్డుల్ని ఈ నెల 26 నుంచి జారీ చేయటం షురూ చేస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. మొత్తంగా రేషన్ కార్డుల కోసం వెయిట్ చేస్తున్న వారికి ఊరట కలిగించేలా ముఖ్యమంత్రి రేవంత్ తాజా ప్రకటన ఉందని చెప్పాలి. కొత్త రేషన్ కార్డుల కోసం ఇపపటి వరకు ఆన్ లైన్ లో మీ-సేవలో అప్లై చేయాల్సి వచ్చేది. ఇపపుడు ఆఫ్ లైన్ లోనూ దరఖాస్తులు తీసుకోవాలని మంత్రివర్గం నిర్ణయించింది. గ్రామ సభలు..బస్తీ సభలు నిర్వహించి దరఖాస్తుల్ని తీసుకుంటారు. వాటిని కంప్యూటర్ లో నమోదు చేసి.. ఈ నెల 26 నుంచి కార్డుల్నిజారీ చేస్తారు. అదే సమయంలో ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారివి ఆమోదించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెళ్లైన తర్వాత అత్తారింట్లో తమ పేర్లను నమోదుచేయాలని కొందరు..

తమ పిల్లల పేర్లు నమోదు చేయాలని.. ఇలా దాదాపు12 లక్షలకు పైగా అప్లికేషన్లు ఉన్నాయి. వాటిని సైతం మార్చి.. కొత్తవి జారీ చేయాలని నిర్ణయించారు. మంత్రిమండలి సమావేశంలో మరిన్ని నిర్ణయాల్ని తీసుకున్నారు. పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో 588 కారుణ్య నియామకాలకు ఓకే చెప్పారు. పంచాయితీ రాజ్.. గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని జిల్లా పరిషత్ లు.. మండల పరిషత్ లలో పని చేసే 588 మంది సిబ్బంది అనారోగ్య సమస్యలతో పాటు ఇతర కారణాలతో మరణించారు. వారి కుటుంబాలకు చెందిన వారు ఉద్యోగాల కోసం కారుణ్య నియామకాలు చేపట్టాలని ఆరేళ్లుగా కోరుతున్నారు. ఇందుకు సీఎం ఓకే చెప్పారు.కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్ గా మార్చేందుకు ములుగు పంచాయితీని మున్సిపాలిటీగా చేసేందుకుమంత్రి మండలి ఓకే చెప్పింది. 2022 సెప్టెంబరులోనే రాష్ట్ర అసెంబ్లీ ములుగును మున్సిపాలిటీగా మార్చిన బిల్లుకు ఓకే చెప్పినా..

గవర్నర్ ఆమోదం తెలపలేదు. దీనిపై మంత్రి సీతక్క చొరవ తీసుకోగా.. బిల్లులోని లోపాల్ని రాజ్ భవన్ తెలపటంతో దాన్ని సవరించి కొత్త ప్రతిపాదనను మంత్రి మండలిలో సమర్పించగా.. అందుకు ఆమోదం తెలిపారు. దీంతో.. గవర్నర్ ఆమోదం కూడా త్వరలోనే పొందు తుందని పేర్కొన్నారు. ఇక.. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి.. వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన కీలక చర్చను తర్వాతి మంత్రిమండలిలో చేపట్టాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.

### కాంగ్రెస్, బీజేపీకి కూడా
## గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ది చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు.ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

## చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను
## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా వర్చువల్‌గా పాల్గొన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. రూ.413 కోట్లతో అత్యాధునిక సాంకేతికత, సౌకర్యాలతో నిర్మించిన ఈ టెర్మినల్‌ను గత ఏడాది డిసెంబర్ 28న ప్రారంభించాల్సి ఉంది. కానీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వాయిదా పడింది.టెర్మినల్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మెట్రో నెట్ వర్క్ వెయ్యి కిలోమీటర్లకు పైగా విస్తరించినట్లు చెప్పారు. తెలంగాణ, జమ్ము కశ్మీర్, ఒడిశాలలో కొత్త కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయన్నారు. చర్లపల్లి టెర్మినల్ ద్వారా సికింద్రాబాద్, కాచిగూడ స్టేషన్లపై ఒత్తిడి తగ్గుతుందన్నారు. దేశవ్యాప్తంగా హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోందని తెలిపారు. వందేభారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. దశాబ్ద కాలంలో రైల్వే కొత్త రూపు సంతరించుకుందన్నారు. రైల్వేల ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్ని మార్చిందని వ్యాఖ్యానించారు. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నామన్నారు. రైల్వే రంగంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఆధునికీకరణతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. వందే భారత్ రైళ్లలో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు.

# కొక్కొరొకో... సంక్రాంతి పందేనికి వేళయింది !

మొదటి పేజి తరువాయి




ఇక గ్రామీణ ప్రాంతాలలో అచ్చమైన తెలుగు పండుగ ఆంగ్ల సంవత్సరంలో వచ్చే మొదటి పెద్ద పండుగ అయిన సంక్రాంతికి కోడికీ భలే లింక్ ఉంది. / సంక్రాంతి వచ్చిందంటే చాలు కోడి పందేలకు తెర లేస్తుంది. బరులు గీస్తుంది, పురులు విప్పుకున్న పురుషం అంతా కోడి పందేలలో కనిపిస్తుంది. ఏటా మూడు నాలుగు రోజుల పాటు సాగే ఈ కోడి పందేలు పల్లె సీమలకు కొత్త కళను తెస్తాయి. అంతే కాదు తమిళనాడులో జల్లికట్టు మాదిరిగా సంప్రదాయానికి పెద్ద పీట వేస్తూ పల్లె ముచ్చట్లు చెబుతారు. ఎప్పటి మాదిరిగానే 2025 వచ్చేసింది. ఈసారి కూడా పల్లెలన్నీ కోడి పందేల కోసం సిద్ధమవుతున్నాయి. ఎటు చూసినా ఆ సందోహం కనిపిస్తోంది. సంక్రాంతి పండుగకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. వారం గడిస్తే ఇక ముంగిట్లో పండుగే. దాంతో కోడి పందేలకు అంతా రెడీ అవుతోంది. ఎవరి లెవెల్ వారిది ఎవరి స్థాయి వారిది అన్నట్లుగా గొప్పోళ్ల నుంచి సగటు జనాల వరకూ ఏ బరులు గీస్తున్నారు. కోడి పందేలకు తెర లేపుతున్నారు. సంక్రాంతి పండుగ అంటే కోడి పందేలు అన్నది వెంటనే తోస్తుంది. అది లేక పోతే ఇది లేదు అన్నట్లుగా ఉంటుంది. ఇక గోదావరి జిల్లాలలో కోడి పందేలు ఒక ప్రత్యేకతగా చూడలి, నిజంగా గ్రామీణ వాతావరణం ఈ రోజుకీ అక్కడ పచ్చగా వెచ్చగా ఉంటుంది. అంతే కాదు సంప్రదాయాలు సంస్కృతి కూడా అక్కడ కనిపిస్తుంది. దాంతో ఈసారి కోడి పందేలు కోట్ల రూపాయలతో సాగుతున్నాయని అంటున్నారు. కోడి పందేలు కట్టేవారు ఒక ఎత్తు అయితే చూడడానికి వచ్చేవారు మరో ఎత్తు. కార్ల నుంచి సైకిళ్లూ కాలి నడకన కూడా వచ్చి మరీ ఈ పందేలను చూస్తారు. దాంతో సంక్రాంతి పండుగ తిరునాళ్ళనే తలపిస్తుంది. వేలాదిగా జనాలు కోడి పందేలా బరుల వద్దకు చేరుతారు అంటే అతి పెద్ద వేడుక ఎలాంటితో మరి చెప్పాల్సిన అవసరం అయితే లేదు. ఇక ఆరేడు నెలల బట్టి కూడా సంక్రాంతి కోడిని పందెం కోడిని రెడీ చేస్తారు. దానికి ఎంతో పౌష్టికమైన అహారాన్ని కూడా అందిస్తారు. దానికి మామూలుగా శిక్షణ ఇచ్చి బరులలోకి వదలరు. ఎంతో కసరత్తు చేయిస్తారు. ఒక విధంగా చెప్పాలీ అంటే పందెం కోడి అంటే మల్ల యోధుడికి ఏ మాత్రం తీసిపోదు అని చెప్పాల్సిందే. గెలిచిన కోడి అంటే దానికి వచ్చే ఖ్యాతి అపారంగా ఉంటుంది. దానిని ఒక మహరాజుగా చేసి ఊరిలో ఊరేగింపు చేస్తారు. ఇక దానిని పెంచిన ఆసామికి ఏదో రాజ పదవి దక్కినంత్లే ఫీల్ అవుతాడు. ఈసారి కోడి పందేలకు అంతా సిద్ధం అయిపోతోంది. గోదావరి జిల్లాలలో హెటళ్ళు అడ్వన్స్ బుకింగ్ తో హౌస్ ఫుల్ అయిపోయాయి. నాలుగు రోజుల పాటు గోదావరి ఏరియాలో విడిది చేయడానికి డబ్బున్న మారాజులు అంతా తరలి వస్తున్నారు. దాంతో ఈ సంక్రాంతి సరికొత్తగా గతంలో లేని విధంగా చేసుకోవడానికి కూడా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక సంక్రాంతి వేళ కోడి పందేలు బరులతో పాటు మందూఒ ముక్కా అన్నీ కూడా ఉండాల్సిందే. దాంతో దేని బిజినెస్ దానిదే అన్నట్లుగా కోట్ల రూపాయలు అలా ఏరులై పారుతాయి. మొత్తానికి చూస్తే గోదావరి సంక్రాంతి ఒక స్పెషల్ గానే చెప్పాలి. గోదావరి చల్లంగా పారుతూ ఇవన్నీ గమనిస్తుంది. పల్లె మేలుకొలుపుని చూస్తుంది. ఒళ్ళు విరుపుని చూస్తుంది. కోడి పందేలలో రోషాని పౌరుషాన్ని చూస్తుంది. అన్నీ చూస్తూ ఇదే మన సంప్రదాయం అని చెబుతుంది. పెద్ద పండుగకు ఎపుడూ గోదావరి తల్లి చల్లని ఆశీస్సులు ఉంటాయని జనాలు కూడా నమ్ముతారు.ఏది ఏమైనా ఈసారి కూడా శభాష్ అనేలా పందెం కోళ్ళ కాళు దువ్వుతున్నాయి. గెలుపు ఓటముల సంగతి పక్కన పెడితే ఇది ఒక ఆనవాయితీగా వస్తోంది. ఇది మట్టి నేర్పిన కల్చర్ గా భావిస్తూ తరాలు మారినా కొనసాగిస్తూ వస్తున్నరు. సో ఈసారి కూడా అంతా పక్కా రెడీ అని అంటున్నారు.

## ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన సదస్సు



రామడుగు, (జనం రిపోర్టర్ ):రామడుగు మండల కేంద్రంలోని ఆటో యూనియన్ సభ్యులకు అవగాహన సదస్సుపోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏ ఎస్ ఐ. రాజయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఆటో లైసెన్స్ ఇన్సూరెన్స్ పేపర్స్ ఫిట్నెస్ కాకి చొక్కా తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రమాదాలు జరగకుండాఅరికట్టవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఎటపాక మండల నూతన ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు.



ఎటపాక (జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, నూతన ఎస్సై ని ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఈరోజు పుష్పగుచ్ఛం ఇచ్చి, సాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ ఎటపాక మండలంలో ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్ కాపాడుతూ, ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలుపరిచే దిశగా ముందుకు సాగాలని విన్నవించడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అప్పలరాజు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజా సమస్యల పట్ల, స్పందిస్తూ ఆ యొక్క సమస్యలను తీర్చే దిశగ ముందుకు సాగుతూ ఫ్రెండ్లీ పోలీసు లా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు,( బుజ్జి) గుండాల ఉప సర్పంచ్, తోట శశి కుమార్, మండల యువజన నాయకులు, ముత్తిపోయిన రాము ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## క్యాలెండర్ ని ఆవిష్కరింప చేసిన మండల సిపిఐ పార్టీ కార్యదర్శి - గంగాధర్



నార్పల(జనం రిపోర్టర్ ): నూతన సంవత్సరం - 2025 క్యాలెండర్ ని సోమవారం మండల సిపిఐ పార్టీ కార్యదర్శి గంగాధర్ ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యకర్తలు సుధాకర్, నాగరాజు, షేక్షావలి, నారాయణప్ప, తిమ్మిరాజు, నారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్యాలెండర్ ని ఆవిష్కరింప చేసిన మండల జనసేన పార్టీ నాయకులు - గంజికుంట రామకృష్ణ, లోకేష్



నార్పల(జనం రిపోర్టర్ ): నూతన సంవత్సరం - 2025 క్యాలెండర్ ని సోమవారం మండల జనసేన పార్టీ కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, లోకేష్ ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ కార్యకర్తలు పొన్నతోట రామయ్య, తుపాకుల భాస్కర్, షేక్షావలి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## శింగనమలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం





నార్పల,(జనం రిపోర్టర్ ):శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆర్డీఓ కేశవనాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు. పాల్గొన్నారు,

## యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో..ముఖ్యమంత్రి, ,మంత్రి, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం.....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06. స్థానిక ప్రధాన చౌరస్తాలో యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో....రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి, ఎకరాకు 12 వెయ్యిల రూపాయలు చొప్పున రైతు భరోసా పథకం, అలాగే వ్యవసాయ భూములు లేని రైతులకు సంవత్సరానికి 12వేల రూపాయల చొప్పున,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేయాలని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించిన, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం



ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ చిత్రపటానికి పాలాభిషేకం, స్వీట్ల పంపిణీ నిర్వహించారు.అనంతరం నాయకులు మాదరబోయిన రవికుమార్, దిటి బాలరాజు మాట్లాడుతూ...కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నాము.ఈ పథకాలన్నీ జనవరి 26వ. తేదీ రిపబ్లిక్ దినోత్సవం నుంచి ప్రారంభమవుతాయి. ఆరోజుకు ఒక ప్రత్యేకత ఉంది, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, జనవరి 26 నుంచి ఈ పథకాలన్నింటినీ అమలు చేయాలని నిర్ణయించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాతపల్లి ఎల్లయ్య, కొలిపాక సుజాతా, బొమ్మక రాజేష్, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయన ఓదెలు, చుక్కల శ్రీనివాస్, యుగంధర్, సింహాచలం, దాసరి విజయ్, ఆడెపు దశరథం, నజీముద్దీన్,గడ్డం శ్రీనివాస్, మాలెం మధు, బుర్ల శ్రీనివాస్, ఎండి గఫూర్, బాబు మియా, కూడుదల శివ, వెంకటరమణ, మద్దెల శ్రీనివాస్, పూసల శ్రీనివాస్, సది, అల్లి శంకర్, గౌస్ బాయ్, ఆవిద్, నాంపల్లి, దొంతుల కిరణ్, శోభ, శారద, రజిత, కనక లక్ష్మి, సుజాత, పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మంజా నిషేదం, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు..... నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు... పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: జనవరి 06. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, రామగుండం పోలీస్ కమిషనర్ ఒక ప్రకటన లో తెలిపారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా కావడంతో, జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలను మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదేక్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని సీపీ తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే, చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా వుంటుంది అని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చైనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని, ప్రధానంగా ప్రజలు సైతం చైనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని, అలాగే ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## నీల్వాయి పోలీస్ ఆధ్వర్యంలో 25 మంది కి కంటి ఆపరేషన్ లు....






రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06. రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలతో వేమన పల్లి మండలం లోని ఆశ్రమ పాఠశల వద్ద మావోయిస్టు ప్రభావిత ప్రాంత ప్రజల కోసం నీల్వాయి ఆధ్వర్యంలో.. పోలీస్ మీకోసం లో భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో, కంటి డాక్టర్ సుమారు 67 మంది కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించడం జరిగింది. వారిలో 25 మందిని చెన్నూర్ రూరల్ సిఐ సుధాకర్, నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ ఆధ్వర్యంలో... సోమవారం మంచిర్యాల లోని శంకర్ నేత్రాలయ హాస్పిటల్ వారి సహకారం తో, చెన్నూర్ లోని కిరణ్ హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ శిబిరానికి తరలించడం జరిగింది. కంటి సమస్యతో బాధపడుతున్న మిగితా వారికి మళ్ళీ తేది ప్రకటించి ఆపరేషన్ క్యాంపుకు తరలించి, కంటి ఆపరేషన్ చేపిస్తామని పోలీస్ వారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటు, చట్టపరిధిలో సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణకోసం పని చేస్తాం అని ఎస్ఐ తెలిపారు.



## నిలువ దోపిడీకి సహకరిస్తున్న విద్యుత్ అధికారులు.

రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె పట్టణంలో కేటగిరి -2 లో 3 ఫేజ్ సర్వీస్ గల సుమారు 200 మంది విద్యుత్ వినియోగదార్లు తాము వాడుతున్న మీటర్లకు, విద్యుత్ అధికారుల సూచనల మేరకు కెపాసిటర్లు బిగించి, యూనిట్ల కంటే 1 నుండి 10 యూనిట్లు ఎక్కువగా చూపిస్తున్నా , యూనిట్లకే బిల్లింగ్ జరుగుతున్నప్పటికీ, వినియోగదారులు తమ బాధ్యతగా బిల్లులు చెల్లించుచున్నారు .అని పట్టణ వినియోగదారుల సంఘం కార్యదర్శి సి వి మోహన్ రావు తెలియజేశారు సోమవారం ఆయన మాట్లాడుతూఇటీవల మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు బిగించినందున, డిసెంబర్ 2024 విద్యుత్ వినియోగము తాలూకు బిల్ ను జనవరి మూడవ తేదీన జారీ చేయగా, అందులో యూనిట్ల కంటే మూడు రెట్లు ఎక్కువగా యూనిట్లను చూపించినది. 2024 నవంబర్ తాలూకు బిల్లును పరిశీలించగా, యూనిట్లు 821గాను, యూనిట్లు 826 గాను నమోదుకాబడి, 826 యూనిట్లకు బిల్లు ఇచ్చినందున, రూ. 10,172/- లు చెల్లించిన్నారు. స్మార్ట్ మీటర్ బిగించిన దర్మిలా ఆ వినియోగదారునికే డిసెంబర్ 2024 తాలూకు బిల్ ను 3.1.2025 న జారిచేయగా, 671 యూనిట్లుగాను, 1795 యూనిట్లుగాను, అంటే షుమారుగా 3 రేట్లు ఎక్కువగా చూపించి, రూ. 20,067/- లు చెల్లించమని బిల్ జారీ చేసినారు. ఇదేవిధంగా బిల్లింగు జరిగిన వారికందరికి, 2/3/4 రెట్లు ఎక్కువ మొత్తములలో బిల్లులు జారీ అయినవి, జారీ అగు చున్నవి.స్థానిక విద్యుత్ వినియోగదార్లు ఈ విషయంపై స్థానిక విద్యుత్ ఏఈఈ గారిని సంప్రదించగా, కెపాసిటర్ ఉండుటవలన స్మార్ట్ మీటర్లు ఎక్కువ రీడింగు చూపించినవని, స్మార్ట్ మీటర్ తో మాకు ఎటువంటి సంబంధం లేదని, ఇచ్చిన బిల్లు ప్రకారం బిల్ మొత్తములు చెల్లించండి, కెపాసిడరు తీసివేయాలా - వుంచాలా అనేది నేను చెప్పను అని అనగా, వినియోగదారులు తమ తప్పు ఏమియు లేనందున, %ఖఔ౧% యూనిట్లు కంటే ఎక్కువగా చూపించిన యూనిట్లకు విధించిన బిల్లు మొత్తమును రద్దు చేయవలసిందిగా కోరగా, వారు నిరాకరించినారు. విద్యుత్ అధికారులు ఈ విధముగా నిలువు దోపిడీకి సహకరించు చున్నందున, విద్యుత్ వినియోగదారులు ఆర్థికంగా, మానసికంగా చాలా బాధపడుతున్నారు.పై సమస్యలను సహృదయంతో పరిశీలించి, కెపాసిటర్ వుంచాలా - తీసివేయాలా అనే విషయం మీద మీ అభిప్రాయము తెలియజేయుచూ, ఎక్కువగా చూపించిన యూనిట్లకు విధించిన బిల్ మొత్తములను రద్దు చేయుటకు తగిన ఉత్తర్వులు ఇవ్వవలసినదిగా, గుంటూరు సర్కిల్ విద్యుత్ గారిని మా సంఘము తరఫున కోరటమైనది.

## గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లాకు అధ్యక్షుడిగా డాక్టర్ కే భాస్కరరావు ఎంపిక



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఈ రోజు గవర్నమెంట్ కాలేజీ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ యొక్క బాపట్ల జిల్లా యూనిట్ కు జరిగిన ఎన్నికలలో ప్రెసిడెంట్ గా డా.కే. భాస్కరరావు, ఎకనామిక్స్ లెక్చరర్, రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెక్రటరీ గా డా.వి.ప్రసాద్, ఫిజిక్స్ లెక్చరర్ , అద్దంకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ట్రెజరర్ గా ఎన్.అంకమ్మ, జువాలజీ లెక్చరర్, చీరాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వైస్ ప్రెసిడెంట్ గా డా.ఎస్.కే.అబ్దుల్ కలాం, కామర్స్ లెక్చరర్, బాపట్ల మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి డా.బి. సుధాకర్ రెడ్డి, కామర్స్ లెక్చరర్ , గుంటూరు మహిళా డిగ్రీ కళాశాల తెలిపారు. ఎన్నికైన బాపట్ల యూనిట్ కు స్థానిక అద్దంకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెంబెర్స్ శుభాకంక్షలు తెలిపారు...

## ప్రజల పై మల్లన్న స్వామి ఆశీస్సులు ఉండాలి: నీలం మధు ముదిరాజ్

**పటాన్చెరు మండలం పోచారం గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.**



(జనం రిపోర్టర్ ):మల్లన్న స్వామి ఆశీస్సులు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్



మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భిక్షపతి,కిష్టయ్య, నాగభూషణం,మల్లేష్,సత్తయ్య, దేవరాజ్,రవి,భద్రయ్య, నవీన్,మధు, ప్రవీణ్,జాతర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్**



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ): హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ లో నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన... బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

## గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లాకు అధ్యక్షుడిగా డాక్టర్ కే భాస్కరరావు ఎంపిక



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఈ రోజు గవర్నమెంట్ కాలేజీ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ యొక్క బాపట్ల జిల్లా యూనిట్ కు జరిగిన ఎన్నికలలో ప్రెసిడెంట్ గా డా.కే. భాస్కరరావు, ఎకనామిక్స్ లెక్చరర్, రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సెక్రటరీ గా డా.వి.ప్రసాద్, ఫిజిక్స్ లెక్చరర్ , అద్దంకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ట్రెజరర్ గా ఎన్.అంకమ్మ, జువాలజీ లెక్చరర్, చీరాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వైస్ ప్రెసిడెంట్ గా డా.ఎస్.కే.అబ్దుల్ కలాం, కామర్స్ లెక్చరర్, బాపట్ల మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి డా.బి. సుధాకర్ రెడ్డి, కామర్స్ లెక్చరర్ , గుంటూరు మహిళా డిగ్రీ కళాశాల తెలిపారు. ఎన్నికైన బాపట్ల యూనిట్ కు స్థానిక అద్దంకి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెంబెర్స్ శుభాకంక్షలు తెలిపారు...

# ఆర్డీవో గ్రీవెన్స్ కు రెండు అర్జీలు నమోదు



రేపల్లె (జనం రిపోర్టర్ ):రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయం రేపల్లె నందు శ్రీయుత రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి అధ్యక్షతన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూసదరు కార్యక్రమమునకు వచ్చిన ఫిర్యాదు వివరములు తెలియజేశార 1. రేపల్లె మండలం రేపల్లె సబ్ ట్రెజరీ కార్యాలయమునకు సంబంధించి సుమారు 1200 మంది పెన్షన్ దారులు ఉన్నారని , వీ రందరికి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ నెంబర్ 737/. . అన్నారు వీటిని ఆయా శాఖలకు పంపి త్వరితగతిన పరిష్కారమయాల చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు

# మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పైన ఇబ్బంది పడుతున్న బాధితులు....

## పట్టించుకోని అధికారులు, చలనం లేని నాయకులు.....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06. సింగరేణిలో ఎన్నో సంవత్సరం నుండి మారుపేరు విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పైన ఇబ్బంది పడుతున్నాం. సమస్య పరిష్కారం లేక, మానసికంగా బాధపడుతూ నా తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయారు. యాజమాన్యం గాని, సింగరేణి యూనియన్ నాయకులు ఎటువంటి విధంగా చీమకుట్టినట్లు కూడా అనిపివ్వడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో మారుపేర్ల సమస్య పరిష్కారమే మొదటి అంశంగా పరిష్కరిస్తామని చెప్పినటువంటి మాట , ఇప్పటికి నెరవేరడం లేదు. సమస్య పరిష్కారం కొరకై సింగరేణి సంస్థ డైరెక్టర్ బలరాం ని కలవడానికి ప్రయత్నం చేసిన కూడా పోలీసుల అరెస్టులు జరుగుతున్నాయి. యూనియన్ నాయకులు గాని, సింగరేణి సంస్థ అధికారులు గానీ మమ్మల్ని పయందోళనకు, ఆందోళన గురి చేస్తున్నారు. కంపెనీ ఈపిఆర్ రికార్డులు మా పేర్లు లేవా, మేము కంపెనీ ఏ మోసం చేసాం, మమ్మల్ని ఎందుకు ఇంత శిక్షిస్తున్నారు అని బాధితులు విలపిస్తున్నారు. బాధితుడు ప్రదీప్ మాట్లాడుతూ,ఈ సమస్య కాలంలో నా తల్లి తండ్రులను కూడా కోల్పోయాను. ఇది కేవలం సింగరేణి సంస్థ చేసినటువంటి హత్య మాత్రమే, నాలాగా మొన్నటికి మొన్న శ్రీధర్ అనే బాధితుడు ఇదే మారుపేరుల సమస్య పరిష్కారం దొరకక వారి యొక్క తండ్రి, శ్రీధర్ అన్న ఇద్దరు చనిపోవడం కూడా జరిగింది. ఇప్పటికైనా సింగరేణి సంస్థ వన్ టైం సెటిల్మెంట్ కింద, మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్య పరిష్కరించి,, మాకు న్యాయం జరగాలని ఈ పత్రిక సమావేశంలో వేడుకుంటున్నాం అని, తమ బాదలు వ్యక్తం చేశారు. ఈ పత్రిక సమావేశంలో ప్రదీప్ కుమార్, దుమ్మటి రాజు, తిరుమల శ్రీనివాస్, బొమ్మక కార్తిక్, లక్క శ్రావణ్, తదితరులు మారుపేర్ల బాధితులు పాల్గొన్నారు.

# గుంతలు పూడ్చండి మహాప్రభో..



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కసుక్రరు గ్రామ ప్రధాన రహదారిలో నెల రోజుల క్రితం పెద్దగుంత పడి వాహనదారుల ప్రయాణానికి ప్రాణ సంకటంగా మారింది. స్థానిక సచివాలయ అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు గుంతలో పడి గాయాల పాలవుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ప్రమాద భరితంగా మారిన గుంత మరమ్మత్తులు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నూతన డైరీని ప్రారంభించిన న్యాయవాదులు



రేపల్లె (జనం రిపోర్టర్ ):ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లా ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర డైరీని సీనియర్ న్యాయవాది దారం సాంబశివరావు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఎల్ నా ఈయకులు పి. నాగాంజనేయులు మాట్లాడుతూ ఈ డైరీ న్యాయవాదులకు ఎంతో తొడ్పడుతుందన్నారు. విలువైన సమాచారాన్ని డైరీలో పొందుపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు దారం సాంబశివరావు, ఒడుగు రాంబాబు, న్యాయవాదులు రబ్బానీ, పి. భూషణం, మోర్ల కృష్ణారావు, ఉప్పాల శ్రీనివాసరావు, కె. ప్రసాద్, సూరిబాబు, రామారావు, ఆర్. ప్రతాప్, రమేష్ రాంజీ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు



పొన్నూరు (జనం రిపోర్టర్ ):రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. స్థానిక గుంటూరు నగరం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే 'విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు2025' ఘనంగా ప్రారంభించారు. తొలిరోజు సోమవారం కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడాంశాలతో పాటు నృత్యం, సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని తెలియజేసారు. స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఒలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు నగదు ప్రోత్సాహకంతో పాటు గ్రూప్ 1 ఉద్యోగాన్ని తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఆసియా క్రీడలు, ఖేలో ఇండియా.. తదితర క్రీడల్లో సత్తాచాటిన వారికి అందుకు అనుగుణంగా పారితోషికాలు అందిస్తుందని వెల్లడించారు. క్రీడాకారులకు చేయూతనందిచాలనే ఉద్దేశంతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు, స్పోర్ట్స్ మెటీరియల్ అందుబాటులోకి తేవడం, ఇన్సెంటివ్స్ అందించడం, ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించడంతో పాటు తగిన శిక్షణ అందించాలనే అంశాలను స్పోర్ట్స్ పాలసీలో చేర్చినట్లు వివరించారు. అలాగే ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ శాతాన్ని తమ ప్రభుత్వం పెంచిందని.. క్రీడల్లో సత్తాచాటిన వారికి డైరెక్ట్ యూనిఫామ్ జాబ్స్ అందించేలా చర్యలు తీసుకుందని తెలిపారు. అమరావతి ప్రాంతంలో ఒకే చోట అన్ని క్రీడలను ఆడే విధంగా జాతీయ స్థాయి ప్రామాణాలతో కూడిన అమరావతి స్పోర్ట్స్ క్యాపిటల్‌ను తీసుకురావాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని వెల్లడించారు. ప్రతి స్కూల్‌కి కూడా గ్రౌండ్ ఉండాలని జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలంటే కేవలం ఆటలే కాదు.. క్రీడలు ఆత్మగౌరవానికి సంబంధించినవని, దేశం ప్రతిష్టను పెంచేవని చెప్పారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా క్రీడలు, ఇతర రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి వారి విద్యాభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్‌కు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్లప్పుడూ భవిష్యత్తు ప్రయత్నాలకు సంబంధించి మిమ్మల్ని మీరు సిద్ధంగా ఉంచుకోండి. నేర్చుకునే క్రమంలో ఉండటానికి ప్రయత్నించండి. ఎప్పటికప్పుడు మీరు మిమ్మల్ని అప్‌డేట్ చేసుకుంటూ ఉండండని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ.అనురాధ, నిరుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## -కురుమ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షులు కదారి అయిలయ్య కురుమ



కరీంనగర్, (జనం రిపోర్టర్ ):కరీంనగర్ కలెక్టరేట్ అడిటోరియంలో సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ జిల్లా అధ్యక్షులు కదారి అయిలయ్య కురుమ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ప్రస్తుత ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం, కానీ కురుమ కులం వేరు బీసీ బి సీరియల్ నెంబర్ 11 , యాదవ కులం వేరు బి సి డి సీరియల్ నెంబర్ 33. ప్రస్తుతం కులాల వారిగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లలో కురుమ గొల్ల (యాదవ) కలిపి యాదవ కార్పొరేషన్ అని మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది.కానీ కురుమ కులం వేరు, యాదవ కులం వేరు ఈ రెండు కులాల మధ్యలో వివాహ/ పెళ్లి ఎలాంటి సంబంధాలు గాని, ఇతర సంబంధాలు బంధుత్వాలు కానీ లేవు. కురుమల కుల వృత్తి గొర్రెల పెంపకంతో పాటు దక్కన్ జాతి తెలంగాణ గొర్రెల ఉన్నిని కట్ చేయడం, ఆ ఉన్నితో దారం తయారు చేసి గొంగాల్లు నేయడం, గొంగాల అమ్మకం. అలాగే గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్ని పారిశ్రామిక సహకార సంఘాలు ఊల్ బోర్డ్ కురుమలకు మాత్రమే ఉండేది. ఈ వృత్తి యాదవులు చేయరు. కానీ ప్రస్తుతం యాదవ కులం, కురుమ కులం ఒకటే అనే రీతిలో ఒకటే అనే పద్ధతిలో ఒకటే అనుకోని యాదవ కార్పొరేషన్ అని పెట్టి కురుమలను కూడా అందులోనే చూపించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వం ఇట్టి విషయాన్ని గుర్తించి కురుమలకు వేరే కార్పొరేషన్ మరియు యాదవులకు వేరే కార్పొరేషన్ ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయుచున్నాము. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం ఆడహాట్ కమిటీ అధ్యక్షుడు కదారి అయిలయ్య కురుమ, జిల్లా కురుమ సంఘం అడహాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రే రాజు కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, పంచాయతీ కమిటీ జిల్లా అధ్యక్షులు కోరే గట్టయ్య కురుమ, నగర కురుమ సంఘం అధ్యక్షులు కర్రె శ్రీనివాస్ కురుమ, విద్యా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు సేవెళ్లే కొమురయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాక్షులు ఈరల్ల విజయ్ కుమార్ కురుమ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పంబ్బాల్ల వీరయ్య కురుమ, సాయిళ్ళ రాజ మల్లయ్య కురుమ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన ఐ టి డి ఏపిఓ.



ఎటపాక (జనం రిపోర్టర్ ): ఐ టి డి ఏపిఓఓఅపూర్వ భరత్ చట్టి సెక్టార్ వేగితోట అంగన్వాడీ కేంద్రంను సందర్శించి అంగన్వాడీ కార్యకర్తలపాలను పర్యవేక్షించటం జరిగింది ఇందులో భాగంగా ప్రతి నెల అంగన్వాడీ కేంద్రం లొ జరిగే గ్రోత్ మానిటరింగ్ ని పర్యవేక్షించారుఅంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువు ఎత్తు తుయ్యడం మరియు పెరుగుదల పర్యవేక్షణను ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారిని శ్రీమతి పి. విజయ గౌరి ఐటీడీఏ పీవో కి వివరించారు తదుపరి ప్రిస్కూల్ పిల్లలతో ముచ్చటించి ప్రిస్కూల్ ఆట పాటలను విక్షించారు.ఈ సందర్శన లొ భాగంగా అంగన్వాడీ కేంద్రం భవనం కూడా పర్యవేక్షించారు అంగన్వాడి కేంద్ర భవనం అసంపూర్ణం గా



ఉండడం గమనించి తదుపరి మరమ్మత్తులను వెంటనే పూర్తి చెయ్యవలిసింది గా సంబంధిత అధికారులను ఆదేసించియున్నారు.ఇందులో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శ్రీమతి విజయ్ గౌరి సెక్టార్ సూపర్వైజర్ కుమారి దుర్గా ప్రియాంక లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది

# పరిష్కార వేదికలో రెండు ఫిర్యాదులు.

## వినతులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రాజరాజేశ్వరీ.



నరసాపురం,(జనం రిపోర్టర్ ):స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెండు ఫిర్యాదులు అందినట్టు తహశీల్దార్ టి.రాజరాజేశ్వరీ తెలిపారు. మండలంలోని భూ సమస్యలకు సంబంధించి ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిటి ఎన్ఎస్ఎస్వి ప్రసాద్, ఈవోఆర్డీ కె.నాగేంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హయ్యర్ పెన్షన్ కై శ్రీ నంబులాద్రి స్వామి కి ముడుపు కట్టి, వినూత్న రీతిలో ఎన్టీపీసీ విశ్రాంత ఉద్యోగుల నిరసన ఉద్యమం... !



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06. ఎన్టీపీసీ ఈపీఎస్ - 95 రిటైర్డ్ ఉద్యోగుల కు హైయ్యర్ పెన్షన్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అది ఇంతవరకు అమలు కావడంలేదు. అలాగే ఇప్పటివరకు మినిమమ్ పెన్షన్ వెయ్యి రూపాయలనుండి 7500/- డి.ఎ తోకూడిన పెన్షన్ ఇవ్వాలని, ఎన్ని సంవత్సరాలు పోరాడినా ఫలితం లేదు. అందుకని ఈరెండు రకాల పెన్షన్ అడ్డంకులు అన్ని తొలగి మాకు హయ్యర్ పెన్షన్ రావాలని, ఒక ఉద్యమంలా మూకుమ్మడిగా పూజలు చేసి, నంబులాద్రి స్వామి కి ముడుపు కట్టి ఇటు దేవునికి విన్నపం అటు ఎన్టీపీసీ,ఇపిఎఫ్ఒ అధికారులకు, కేంద్ర ప్రభుత్వానికి కూడా మా నిరసన తెలియజేస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సతీసమేతంగా రేవా నాయకులు, ఆకుల రాంకిషన్, సట్టు ముత్యాలు,తిరుమల సురేందర్, దూడ పోచయ్య, దేవ లాలయ్య , కొలిపాక మల్లయ్య, ఏడెల్లి వెంకటేశ్వర్లు, ఎం.రాం నారాయణ, ఆర్.రాజేశం, అంబటి సత్యనారాయణ, హరకర గోపాల్ రెడ్డి, అక్కపాక రాజయ్య, మూల లక్ష్మయ్య, బుర్ర రాజయ్య గౌడ్, తాడూరి రాజయ్య గౌడ్, చట్ల కనకయ్య గౌడ్,జి. సాంబమూర్తి, ఎస్. వెంకయ్య, ఇ. పురుషోత్తం రావు మొత్తం 50 మంది పాల్గొన్నారు.అలాగే ఓదెల, సుందిళ్ల, కొండగట్టు, వేములవాడ, యాదగిరి గుట్ట మొదలగు అన్ని దేవస్థానాలకు ఎన్టిపిసి విశ్రాంత ఉద్యోగులం సామూహికంగా వెళ్లి పూజలు జేసి హయ్యర్ పెన్షన్ కై ముడుపులు కడుతాం అని తెలిపారు.

# పెండింగ్ చలానాల రికవరీ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఏసీపీ తిలక్

## డ్రోన్ పనితీరును పరిశీలించిన ఏసీపీ తిలక్




ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ):నందిగామ,జనవరి 6:కమిషనర్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఏసిపి తిలక్ సీఐ వైవి ఎల్ నాయుడు వారి సిబ్బందితో నందిగామ పట్టణంలోని గాంధీ సెంటర్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పెండింగ్ చలానాలు రికవరీ చేశారు.ఏసిపి తిలక్ మాట్లాడుతూ మీ వాహనాలపై ఏమైనా చలానాలు పెండింగ్ ఉన్న యెడల తక్షణమే పెండింగ్ చలానాలను మీ సేవ ద్వారానో ఫోన్ పే ద్వారానో తక్షణమే చెల్లించాలని అలా చెల్లించని వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పోలీస్ సిబ్బంది మహిళా సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్టాండ్ ని పునరుద్ధరించండి - మండల టిడిపి నాయకులు ఆకుల బాబు

నార్పల మండల(జనం రిపోర్టర్ ): కేంద్రంలోని ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండును పునర్ నిర్మించి ప్రయాణికుల సౌకర్యార్థం వినియోగించాలని శింగనమల నియోజకవర్గ స్థాయిలో నేడు నిర్వహిస్తున్న ప్రజా సమస్య పరిష్కార వేదికలో (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం పీ జీ ఆర్ ఎస్)జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ,కి నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆకుల విజయ్ కుమార్ (బాబు) వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్టిసి బస్టాండ్ ఉపయోగంలో లేక ప్రయాణికుల చాలా అవస్థలు పడుతున్నారని, అలాగే ఈ ఆర్టీసీ బస్టాండ్ ని అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారని కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి మాతంగి నరసయ్య విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ...

## విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు కృతజ్ఞతలు తెలిపిన మాతంగి కుటుంబ సభ్యులు....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06. పెద్దపల్లి జిల్లా రామగుండం పట్టణంలోని గౌతమ్ నగర్ కు చెందిన మేడారం అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి,దళిత వర్గాలకు స్ఫూర్తి ప్రదాత మాతంగి నరసయ్య విగ్రహ ప్రతిష్టాపన కోసం సోమవారం ఎఫ్ సి ఐ గౌతమి నగర్ సెంటర్లో మాజీమంత్రి, మాతంగి నరసయ్య తనయ మాతంగి సునీత, తనయుడు



మాతంగి అజయ్ కుమార్ లు ,మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమార స్వామి, కార్పొరేటర్లు జెట్టి జ్యోతి రమేష్, అడ్డాల స్వరూప రామస్వామి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మోహిత్ సన్నీ, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస,రాజేష్, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చైర్మన్ నాతరి రాయమల్లు, మాజీ మంత్రి మాతంగి నరసయ్య కుటుంబ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మేడారం అసెంబ్లీ నియోజకవర్గంలో మూడుసార్లు శాసనసభ్యునిగా,మంత్రిగా పనిచేసిన మాతంగి నరసయ్య అన్ని వర్గాలకు ఆపద్బాంధవుడన్నారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని దళిత వర్గాలకు నిరంతరం అండగా ఉన్నారన్నారు. మాజీ మంత్రి మాతంగి.నరసయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని, ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా మాతంగి నరసయ్య తనయ మాతంగి సునీత, మాతంగి కుమారులు అజయ్ కుమార్ మాట్లాడుతూ. విగ్రహ ఏర్పాటుకు వచ్చిన నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విగ్రహ ఏర్పాటు చేయడంలో రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పూర్తిగా సహకరిస్తున్నారని, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్నా తరి రాయమల్లు, బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, ఇరుకుల్ల రాజనర్సయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపెల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల క్రిష్టయ్య, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, బిజెపి జిల్లా నాయకురాలు మాతంగి రేణుక, రామగుండం నోటిఫైడ్ ఏరియా మాజీ వైస్ చైర్మన్ పోగాకుల కొమురయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు, బహుజన సమాజ్ పార్టీ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఇరుకుల్ల కనకయ్య , బహుజన సమాజ్ పార్టీ నాయకులు జినుక ఉదయ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంపుల ఓదెలు,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, నియోజకవర్గ ఇన్చార్జి బొట్ల స్వామి మాజీ కార్పొరేటర్ కృష్ణస్వామి, నాయకులు బోట్ల పోచయ్య, మాతంగి నరసయ్య అభిమానులు ఇరుకుల్ల అన్వేష్ కిషన్ రెడ్డి కుమ్మరి, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడ్డ కిలాడి లేడీ భర్తతో కలిసి బ్యాంకు రాబరికి యత్నం

## నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన ఎస్పీ






వనపర్తి (జనం రిపోర్టర్ ):అమరచింతలోని యూనియన్ బ్యాంకు లో భారీ దొంగతనానికి స్కెచ్ వేసి సఫలం కాకపోవడంతో పారిపోయిన నిందితులను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. గత నెల 7వ తేదీన అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి ఎత్తించారని మేనేజర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా రంగంలోకి దిగిన పోలీసులు బ్యాంకులో జరిగిన చోరీపై విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్పీ గిరిధర్ రావు మీడియాకు వెల్లడించారు. దొంగతనానికి పాల్పడ్డ నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత నెల 30వ తేదీన అమరచింతలోని యూనియన్ బ్యాంకు లో అంకిత అనే భర్త తో పాటు మరో ముగ్గురు అర్ధరాత్రి బ్యాంకు వెనుక భాగం కిటికీ గ్రిల్స్ ను ఊడదీసి బ్యాంకులోకి ప్రవేశించి తాము తెచ్చుకున్న గడ్డపారతో మరి ఇతర పరికరాలతో సాంగ్ రూములోకి వెళ్లి లాకర్లను తెరిచేందుకు ప్రయత్నించారు. వారి ప్రయత్నం బెడిసి కొట్టడంతో అక్కడి నుండి పారిపోయినట్లు



ఆనవాళ్లు గుర్తించామన్నారు. వెంటనే డి.ఎస్.పి వెంకటేశ్వరరావు ఆత్మకూరు సిఐ శివకుమార్ అమరచింత ఎస్సై సురేష్ పోలీస్ సిబ్బందితో ఒక టీం గా ఏర్పడి దుండగుల కోసం ప్రత్యేకంగా గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 5వ తేదీన అమరచింతలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద వాహనాల తనిఖీలు ఓ కారులో కొందరు అనుమానాస్పదంతో కనిపించగా వారిని ప్రశ్నించగా దొంగతనానికి ఎక్కించిన వారిని తెలిసిందన్నారు. వెంటనే వారిని విచారించగా పలు ఆసక్తికర విషయాలు తెలుగులోకి వచ్చాయన్నారు. దొంగతనానికి పాల్పడిన వారిలో బీటెక్ చదివిన లేడి అంకిత, ఆమె భర్త భాస్కర్ రెడ్డి, వీరితో పాటు రాచాల భాస్కర్ రెడ్డి, మంద నాగరాజు, గణేష్ లు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. అయితే అంకిత జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. క్రెటా కార్ ఎస్ ఎస్ నెంబర్ 33%ు%2847 లో గద్వాల మరికల్ నారాయణపేట ప్రాంతాలను బ్యాంకులో దొంగతనం చేసేందుకు వెళ్లి అక్కడ వీలుపడక గత నెల 27న సమర్థించే యూనియన్ బ్యాంకు లో దొంగతనానికి ఎక్కించాలని తెలిపారు. బ్యాంకు వెనుక ఉన్న కిటికీ గ్రిల్స్ ని తీసి స్ట్రాంగ్ రూమ్ లోకి ప్రవేశించి గడ్డపార మంకీ స్పానర్ ఐరన్ పైపులు ఉపయోగించి తెరిచేందుకు ప్రయత్నించారు అయితే వీరు ప్రయత్నం బెడిసి కొట్టడంతో అక్కడినుండి పారిపోయారు. సీసీ కెమెరాలో దొరికిపోతామని డివిఆర్ లు ఎత్తుకెళ్లినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల నుండి గడ్డపార, మంకీ స్పానర్ ,ఐరన్ పైపు, డివిఆర్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును చేదించిన డిఎస్పి సీఐ ఎస్ఐ సిసిఎస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## పందెంలో పాల్గొన్నా చట్టరీత్యా నేరమే నిబంధనల అమలుకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలు : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, (జనం రిపోర్టర్ ):విజయవాడ, జనవరి 6 :కోడి పందాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని... ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చర్యలు తప్పవని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడి పందాలు జరక్కుండా తీసుకుంటున్న చర్యలపై సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర పశుసంవర్థక శాఖ కోడి పందాల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 సెక్షన్-10, జంతుహింస నివారణ చట్టం-1960 సెక్షన్ 34 ప్రకారం కోడి పందాలను నిషేధించడం జరిగిందన్నారు. ఈ చట్టాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కోడి పందాలను నివారించేందుకు హైకోర్టు మార్గదర్శకాల మేరకు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో సంయుక్త తనిఖీల బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గ్రామస్థాయి బృందంలో వీఆర్‌వో, పోలీస్ కానిస్టేబుల్, పశుసంవర్థక శాఖ సిబ్బంది ఉంటారని.. మండలస్థాయి బృందంలో తహసీల్దార్, ఎస్‌హెచ్‌వో, మండల పశుసంవర్థక అధికారి ఉంటారన్నారు. అదేవిధంగా జిల్లాస్థాయి బృందంలో ఆర్‌డీవో/సబ్ కలెక్టర్, డీఎస్పీ/ఏసీపీ, పశు సంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. ఈ బృందాలు స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, చట్టాల్లోని అంశాలను వివరించాలన్నారు. పందెం నిర్వహించినా, పాల్గొన్నా చట్ట ప్రకారం నేరమేనని పేర్కొన్నారు. ఎక్కడా పందెం బరులు ఏర్పాటుకాకుండా క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని.. నిబంధనల మేరకు తహసీల్దార్లు, ఆర్‌డీవోలు వారి పరిధిలోని పంచాయతీలకు నోటిఫికేషన్లు జారీచేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పందాలు జరక్కుండా గట్టి నిఘా ఏర్పాటుచేసి, తనిఖీలను ముమ్మరం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

### ఈ నెల 14 నుంచి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు:

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ నుంచి 31 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలు జరగనున్నాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. పశుసంవర్థక శాఖ.. జంతు సంరక్షణ సంఘాలు, రెవెన్యూ, విద్య, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ పక్షోత్సవాలు నిర్వహించాలని సూచించారు. పక్షోత్సవాల సందర్భంగా చర్చలు, నిపుణులతో ఇంటర్వ్యూలు, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి, విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. జంతు సంక్షేమ చట్టాలు, నిబంధనలు తదితరాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో కైండ్‌నెస్ క్లబ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతోందని.. అధికారులు, సిబ్బంది కీలకభాగస్వామ్యంతో పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా పశుసంవర్థక అధికారి ఎం.హనుమంతరావు, జెడ్‌పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డీపీవో పి.లావణ్య కుమారి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి పి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.(డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## సీఐ,ఎస్సైలను సన్మానించిన జెకెసి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్



ఎటపాక (జనం రిపోర్టర్ ):నూతన సంవత్సర సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ కు ఎటపాక సిఐ కన్నప్పరాజు,ఎస్సై జి అప్పలరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినారు. జెకెసీడ్ ట్రస్ట్ డైరీ,క్యాలెండర్లను సిఐ, ఎస్సైలకు అందజేస్తూ నూతన సంవత్సరంలో అందరూ సుఖశాంతులతో ఉండాలని శాంతిభద్రతలు కాపాడే విధి నిర్వహణలో ఆటంకములు ఏర్పడకుండా అన్ని విధాలుగా తోడ్పాటు కలిగేలా ఉండాలని కోరుతూ సీఐ,ఎస్సైలను శాలువాలను కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జేకెసి ట్రస్ట్ సభ్యులు రచూరి చంద్ర శేఖర్, బి ఎం ఎస్ వైద్యులు లికిత,రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా రైతు డిమాండ్స్ డే ను విజయవంతం చేయండి




అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఎం ఎస్ పి చట్టబద్ధం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న ప్రభుత్వాలలో డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఎందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో రైతులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎటువంటి ఆంక్షలు లేకుండా 2 లక్షల వరకు రుణమాఫీ వెంటనే చేయాలని ఎన్నికల ముందు ప్రకటించినట్లుగా ఎకరానికి 7500 రులు రెండు పంటలు కలిపి 15000 రులు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు బోనస్ గా 500 రులు టన్ను చెరుకుకు1000 రులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్యరాజ్య సంఘం ప్రధాన కార్యదర్శి జి వెంకటయ్య, ఎస్ బాలస్వామి, ఎం బాలస్వామి, చింతల అన్న,హుస్సేన్ గోపాల్ నాయక్ రాము నాయక్ కురుమన్న మహమూద్ బి రాజు, ముకుందం సత్య రెడ్డి సుదర్శన్ పాల్గొన్నారు.

## అమరచింతలో పిఎసిఎస్ కార్యాలయం ఏర్పాటు చేయాలని అడిషనల్ కలెక్టర్ కు వినతి




అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):అమరచింత మండల కేంద్రంలో సహకార పరపతి సర్వ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లను సోమవారం అమరచింత వాసులు కోరారు. అమరచింత మండలంలో 14 గ్రామాలు 40 వేల జనాభా 1600 మంది వ్యవసాయదారులు ఉన్నారని మండల కేంద్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవశ్యకతను అడిషనల్ కలెక్టర్ తెలిపారు. మాజీ ఎంపిటిసి తిరుమలేష్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఏపూరి శ్రీనివాసులు, రాకేష్ గౌడ్ తో పాటు పలువురు అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

## చెరువుకు కాలువ నీళ్లని మళ్ళించండి



నార్పల,(జనం రిపోర్టర్ ):మండల టిడిపి పార్టీ నాయకులు ఆకుల విజయకుమార్ (బాబు)శింగనమల నియోజకవర్గం లోని తహసీల్దార్ కార్యాలయంలో నేడు జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నార్పల క్రాసింగ్ లోని పాలిటెక్నిక్ కళాశాల వెనకవైపు ఉన్న చెన్నంపల్లి చెరువుకి కాలువ నీటిని సరఫరా చేయమని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారికి నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) వినతి పత్రాన్ని అందజేశారు. చెరువుకు కాలువ నీరుని నింపడం వలన చుట్టుపక్కల ఎండిపోయినటువంటి బోర్లకు నీటి తంపు ఎక్కితే రైతులు పంటలను పండించడానికి అనువుగా ఉంటుందని కలెక్టర్ గారికి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారికి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ని పునరుద్ధరించండి - మండల టిడిపి నాయకులు ఆకుల బాబు




నార్పల,(జనం రిపోర్టర్ ): మండల కేంద్రంలోని ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండును పునర్ నిర్మించి ప్రయాణికుల సౌకర్యార్థం వినియోగించాలని శింగనమల నియోజకవర్గ స్థాయిలో నేడు నిర్వహిస్తున్న ప్రజా సమస్య పరిష్కార వేదికలో (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం పీ జీ ఆర్ ఎస్)జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ,కి నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆకుల విజయ్ కుమార్ (బాబు) వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్టిసి బస్టాండ్ ఉపయోగంలో లేక ప్రయాణికుల చాలా అవస్థలు పడుతున్నారని, అలాగే ఈ ఆర్టీసీ బస్టాండ్ ని అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారని కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రాంతానికి చెందిన కె. సునీతకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06. గోదావరిఖని శతాబ్ది క్లబ్ సహకారంతో,డిస్టిక్ గవర్నర్ లయన్ ఎన్. వి.రావు, శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు లయన్ సిహెచ్ . కిషన్ రావు, కోశాధికారి లయన్ ఓల్లల. సురేష్ కుమార్ చేతుల మీదుగా కుట్టీ మీషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని, దశాబ్ది క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నాయి అని,వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నాయి అని అన్నారు. శతాబ్ది క్లబ్ అధ్యక్షుడు కిషన్ రావు ను అడగగానే స్పందించి,తమ క్లబ్ లయన్ సభ్యుల సహకారంతో డిస్టిక్ గవర్నర్ చేతుల మీదుగా మిషన్ ఇచ్చినందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అని అన్నారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు శతాబ్ది క్లబ్ సహాయ సహకారాలు అందించాలని, కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది క్లబ్ లయన్ సభ్యులు ముకుంద రెడ్డి, మహేందర్ గౌడ్, బాలసాని స్వామి గౌడ్, ఓం ప్రకాష్, అమరేశ్వర్, సురేందర్ రెడ్డి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామం కొరకు ప్రతిజ్ఞ చేసిన బొందలవాడ గ్రామ ప్రజలు.




నార్పల,(జనం రిపోర్టర్ ):గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆలం వెంకటనరసానాయుడు గ్రామాన్ని దత్తత తీసుకున్నాడు. బొందలవాడ గ్రామములో 2024-25 సంవత్సరపు ఆఖరి గ్రామసభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డీపీఆర్సీ కోఆర్డినేటర్ సౌజన్యాకుమారి, ఈ ఓ ఆర్ డి శైలజరాణి , మాధవిలత పాల్గొన్నారు.2025-26 సంవత్సరానికి సుస్థిరాభివృద్ధి బొందలవాడ గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామ సభకు విచ్చేసినటువంటి వందలాది గ్రామ ప్రజలు గ్రామాన్ని అభివృద్ధి నడిపిస్తామని సంకల్పం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. గ్రామం పరిశుభ్రంగా ఇళ్లలో ఉండే చెత్తంతా చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా గౌరవ ఉపసర్పంచ్ అలం వెంకటనరసానాయుడు బొందలవాడ గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా చేయడానికి తాను ఈ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని తెలియజేశారు. స్వచ్ఛతకు అవసరమైనటువంటి అన్ని సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఇందుకోసం తన సొంత నిధులతో గ్రామంలోని ప్రతి ఇంటికి రెండు చెత్తబుట్టలు సరఫరా చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కోసమే కాక గ్రామ ప్రజల అభివృద్ధి, ఆరోగ్యం గురించి తెలుసుకొనే నాయకుడు దొరకడం బొందలవాడ గ్రామ ప్రజల యొక్క అదృష్టంగా భావించాలని ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్య అతిథులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, వీఆర్వో దాదాపీర్ ,సచివాలయ సిబ్బంది ,వార్డ్ మెంబర్లు నారాయణస్వామి ,బాబు, అనిత 23 వ సాగు నీటి సంఘం అధ్యక్షుడు విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ సామాజిక రాజకీయ ఐక్యవేదిక.... వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06. రామగుండం అంబేద్కర్ చౌరస్తా కూడలిలో మాదిగ సామాజిక రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో... సన్నాహక సమావేశం నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వడ్డేపల్లి సురేష్ మాస్టర్, మనుమల్ల రమేష్, భుష్పక సంతోష్ మహారాజ్, కుక్క గంగా ప్రసాద్ లు మాట్లాడుతూ... ఫిబ్రవరిలో నిర్వహించబోయే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతుగా అనగా 7వ. తారీఖు మంగళవారం ఉదయం 9 గంటలకు అంబేద్కర్ చౌక్ లో, మాదిగ సామాజిక వర్గం, ఉప కులాలు, కళాకారులు, మేధావులు ఆత్మబంధువులు, డప్పు, చెప్పు, కళాకారులతో, గౌరవ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలేసి డప్పులతో గాత్రంతో కార్యక్రమం నిర్వహించ బడుతుంది.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగ సామాజిక వర్గ మేధావులు, కళాకారులు రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరు 58 ఉపకులాలు అందరు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో జూల లింగయ్య, సుందిళ్ల సదానందం, లంక దాసరి సదానందం, ఆర్ముళ్ల సదానందం, ఇదునూరి సదానందం, ఇదినూరి అంజి, అక్కపాక వెంకటేష్, లోకేష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక ఇసుకపల్లి లో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది పోలీసులు కథనం ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో రేపల్లె పట్టణము లో ఇసుకపల్లి లో నంద్యాల రాజేంద్ర కోటేశ్వర రావు వయస్సు 40 కులము కాపు అను అతను అతనికి గల అనారోగ్య కారణాల వలన అతని ఇంటిలోనే ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఉన్నట్టు అది చుసిన అతని భార్య శివ నాగ విజయ లక్ష్మి చుట్టూ ప్రక్కల వారి సహాయముతో అతనిని క్రిందకు దించి రేపల్లె ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా డాక్టర్ చూసి చనిపో యి నట్లు నిర్ధారణ చేసినట్లు, అనారోగ్య కారణాల వలన చనిపోయి నట్లుగా ఇచ్చిన రిపోర్ట్ మేరకు రేపల్లె పోలీసు స్టేషన్ సీఐ ఆదేశముల మేరకు ఎస్ ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.

## వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప చేతుల మీదుగా జనంరిపోర్టర్ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



గుడిబండ (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలో మడకశిర నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్ 2025 నూతన జనం రిపోర్టర్ క్యాలండర్లను సోమవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనం రిపోర్టర్ దినపత్రిక వాస్తవాల వార్తలు రాస్తూ పేదల కోసం,బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు నిజాన్ని నిర్భయంగా వార్తలు జనం రిపోర్టర్ దినపత్రికలో సమాజానికి,ఉపయగపడే సమాచారం ప్రచురితమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యాజమాన్య తిప్పేస్వామి,మాజీ డీలర్ సంఘ అధ్యక్షులు నాగరాజు మండల బీసీ సెల్ పాండు,సయ్యద్, చంద్రశేఖర్, ఏ వన్ అంజన్ ఛానల్ రాయుడు, మడకశిర ఆర్సి ఇంచార్జ్ జనం రిపోర్టర్ కేకాతి శివరాజు తదితరులు పాల్గొన్నారు

## చైతన్యపురి కాలనీకీ చెందిన మహిళా మృతి....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06.ఆదివారం రోజున అందాదా 8:30 గంటలకు చైతన్యపురి కాలనీకీ చెందిన తిప్పట్ల కమల భర్త సుధాకర్ వయస్సు :48 గ్రామం చైతన్యపురి కాలనీ అను ఆ మే కు గతంలో నుండి మద్యం తాగే అలవాటు ఉంది, ఆదివారం రోజున ఆమె పనిచేస్తున్న ఇటుకల కంపెనీకి సెలవు దినం కావడంతో ఆరోజు ఉదయం నుండి ఏమి తినకుండా తాగుతుండడంతో సాయంత్రం అందాద 08:30 గంటల సమయంలో ఇంటి దగ్గరలో గల వారితో మాట్లాడుతూ సడన్గా తనకు తాను కింద పడిపోవడంతో, తన కొడుకు సందీప్ ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకపోయి చేర్పించగా, ట్రీట్మెంట్ పొందుతూ అదే రోజు రాత్రి అందాద 10:07 గంటల సమయంలో చనిపోయింది అని అక్కడి డాక్టర్లు తెలిపారు. ఆమె కొడుకు సందీప్ ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఏఎస్ఐ తిరుపతి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## సింగిరెడ్డి రైతన్నల గురించి మాట్లాడడం సిగ్గుచేటు రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూసే ప్రభుత్వం




అమరచింత వనపర్తి (జనం రిపోర్టర్ ):సాగులో ఉన్న ప్రతి ఎకరాకు షరతుల్లేకూండా రైతు భరోసా అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని అదేవిధంగా భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12000 ఇచ్చే పథకాలను చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరులో రైతు భరోసా, ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల అమలు చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి వ్యవసాయ శాఖ మంత్రి కి, స్థానిక శాసనసభ్యులుకు పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఆయన మాట్లాడతూ పదేళ్లు పాలన సాగించి అధికారంలో ఉండి రాష్ట్ర మంత్రిగా ఉండి నిరంజన్ రెడ్డి గారు జిల్లా మాజీ శాసనసభ్యులు 14 మంది ఉండి ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్టు కూడా చేపట్టకుండా బీడు వారిన ఒక ఎకరాకు కూడా సాగునీరు ఇవ్వకుండా ఉత్తర తెలంగాణకు దాసోహం చేసి మన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి రైతులను పట్టించుకోకుండా రైతుబంధు పేరు చెప్పి రాయితీలను రద్దుచేసి, యంత్ర పరికరాలను, పంట నష్టపరిహారాన్ని రద్దుచేసి ఈరోజు రైతుల గురించి మాట్లాడడం సిగ్గుచేటుగా ఉందని తెలియజేస్తున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ప్రజా పాలన ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ అధిగమిస్తూ ప్రజాసంక్షేమమే పరమవధిక భావించి అమలు చేస్తున్న ప్రభుత్వం అని తెలియజేస్తున్నాను. రైతులకు ఉచిత విద్యుత్తు కోసం యేటా రూ.12 వేలకోట్ల, రుణమాఫీకి రూ 20 వేల కోట్లు, రైతుల ధాన్యానికి 500 బోనస్, పంట నష్టపరిహారం ఇవ్వడం, రైతు బీమా ప్రీమియం చెల్లించడం, పంటల బీమా కోసం రైతుల పక్షాన 2500 కోట్లు చెల్లించారు. ఈ విధంగా ఒక ఏడాదిలో కేవలం రైతుల కోసం 73 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి 54 వేల కోట్ల రైతుల కోసం ఖర్చు చేసిన ప్రభుత్వం చరిత్రలో ఎక్కడ లేదని తెలియజేసుకుంటున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలతో గ్రామాలలో నిజమైన సంక్రాంతి సంబరాలు జరుగుతున్నాయి. సంబరాలను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నాయి పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేసి ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ఎండ కట్టాలని కార్యకర్తలకు పిలుపునిస్తున్నాను.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరమేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్గొండ శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్, రహింతుల్లా, తులసిరాజ్, బాలకృష్ణారెడ్డి, మండల నాయకుడు మణి వర్ధన్ రెడ్డి, చికెన్ వెంకటన్న, షబ్బీర్, గడ్డం శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు వంశీ, కొత్తూరు వెంకటేష్, ఎండి రఫీ, రమేష్, గోపాల్ యాదవ్, ఖలీమ్, శ్రీకాంత్, యాదగిరి, బుచ్చన్న, సుదర్శన్ శెట్టి, రాజశేఖర్ రెడ్డి, ఈర్లదిన్నె శ్రీనివాస్, గజేందర్ రెడ్డి, హమాలి అంజి, అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించండి



కుత్బుల్లాపూర్ (జనం రిపోర్టర్ ):హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ ను నిషేదించాలని ప్రముఖ పర్యావరణ వేత్త కోలా రవీందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బతీస్తున్న ప్లాస్టిక్ పరిశ్రమలు, విక్రయదారులు, జిహెచ్ఎంసి అధికారులు, నాణ్యతలేని కవర్లు తయారుచేసి మార్కెట్లో విడుదల చేస్తున్న పరిశ్రమలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మరియు మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వదిలేయడం వల్ల ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లతో నిండిపోతున్నది. ప్లాస్టిక్ కవర్లతో హైదరాబాద్ ను చూస్తే చాలా బాధాకరంగా మారింది. ఫంక్షన్ హాల్స్, హొటల్స్, దేవస్థానాలకు నాణ్యత లేని కవర్లు ఇవ్వడం భవిష్యత్తులో మనం పర్యావరణాన్ని నాశనం చేసిన వారమవుతామని విచారం వ్యక్తం చేసారు. ఫంక్షన్ హాల్స్, హొటల్స్, దేవస్థానాలకు నోటీసులు ఇచ్చి ప్లాస్టిక్ ఇస్తరాకులు ఇవ్వకుండా నోటీసులు ఇవ్వాలని కోరారు. త్వరలో జరగబోయే జాతరలో ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు పెడుతుంది. ప్రభుత్వం నీళ్లు, కరెంటు, వైద్యం, పోలీసులు జిహెచ్ఎంసి సిబ్బందిని పెట్టి లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టిన సందర్భంగా దేవస్థాన కమిటీలకు ప్లాస్టిక్ కవర్లు వాడకుండా నోటీసులు ఇచ్చి నిరోదించాలని కోలా రవిందర్ ముదిరాజ్ డిమాండ్ చేసారు.

# వాల్మీకుల అభివృద్ధికి కృషి చేస్తా.



నార్పల(జనం రిపోర్టర్ ):మండలం బండపల్లి గ్రామానికి చెందిన తలారి కుల్లాయప్ప రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా,వాల్మీకి కార్పొరేషన్ చెర్మన్ గా కప్పట్రాళ్ల బుజ్జమ్మ విజయవాడలోని బీసీ సంక్షేమ భవనం నందు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు ,హాజరయ్యారు ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి



కార్పొరేషన్ డైరెక్టర్ తలారి కుల్లాయప్ప మాట్లాడుతూ జిల్లా బిసి వాల్మీకుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీలో ఆనాడు ఎన్టీఆర్ ఇప్పుడు చంద్రబాబు నాయుడు బీసీల అభివృద్ధి కోసం ఎంతో తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో వాల్మీకి డైరెక్టర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రినాగప్ప, పి ఎల్ లక్ష్మి నారాయణ,గంగాధర్ నాయుడు,నాగభూషణ,శివారెడ్డి, నాగేంద్ర,వెంకటేష్ పాల్గొన్నారు.

# దాడి లోఒకరికి గాయాలు



నందలూరు, (జనం రిపోర్టర్ ):మండలంలోని నందలూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం క్రికెట్ ఆటలో తలెత్తిన వివాదం యువకుల మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘర్షణలో కరిముల్లా అనే వ్యక్తికి గాయాలు కావడంతో కడప రిమ్స్ కు తరలించారు. ఈ సంఘటనపై దాడికి పాల్పడ్డ వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సంక్షేమ పథంలో ప్రజా ప్రభుత్వం కష్టపడిన కార్యకర్తలకు భరోసా కల్పించే ప్రమాద భీమా పత్రాలు అందజేత

### లబ్దిదారులకు 22 లక్షల కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ
### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సత్యం



చొప్పదండి, (జనం రిపోర్టర్ ):ప్రజా ప్రభుత్వం లో నాయకులంరూ కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.సోమవారం రోజున చొప్పదండి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలసి బైక్ ర్యాలీ నిర్వహించి ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎన్నో ప్రజా సంక్షేమ



కార్యక్రమాలు చేపట్టామన్నారు.కష్టపడిన కార్యకర్తలకు భరోసా కల్పించే క్రమంలో 300 మందికి పైగా కార్యకర్తలకు 10 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిన భీమా పత్రాలను వారికి అందచేశారు. తదుపరి 22 మంది లబ్ధిదారులకు 22,02,552/- (ఇరవై రెండు లక్షల రెండు వేల ఐదు వందల యాభై రెండు రూపాయల) విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణంలో తక్షణ సహాయ చర్యల కింద మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరు కాబడ్డ 4 లక్షల రూపాయల విలువగల డ్రై క్లీనింగ్ షాపును మహిళలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి సేద్యం లాభదాయకం



నందలూరు, (జనం రిపోర్టర్ ):ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో లాభదాయకం, ఆరోగ్యకరమని ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల యూనిట్ ఇన్చార్జి కృష్ణయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడులు పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చునని అన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల వచ్చే ఉత్పత్తుల వల్ల అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఘన, ద్రవ, బీజామృతం లతోపాటు ప్రకృతి ఎరువుల ద్వారానే తాము పంటలు పండించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ మోడల్ మేకర్ పుష్ప, ఐ సి ఆర్ పి లు విజయ కుమారి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలకు భోజనం ప్లేట్స్ వితరణ



నందలూరు, (జనం రిపోర్టర్ ):మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కొరకు శ్రీ సౌమ్యనాథ ఫిల్లింగ్ స్టేషన్ అధినేత ఉప్పు శెట్టి సుధీర్ 120 స్టీల్ భోజనం ప్లేట్లను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో భాగంగా దాత ఉప్పు శెట్టి సుధీర్ విద్యార్థుల కోసం ప్లేట్లు అందించడం అభినందనీయమని అన్నారు. ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం దాతను ప్రిన్సిపల్, అధ్యాపకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కాలువకు మరమ్మత్తులు చేయండి సార్



నందలూరు, (జనం రిపోర్టర్ ): మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీలో గల అరవపల్లె లో జిల్లా పరిషత్ క్రీడ మైదానానికి దగ్గరిలో గల శ్రీరామ దేవస్థానం నందు ఉన్న మలుపులో మురుగు కాలువ దెబ్బతిని సంవత్సరాలు గడుస్తున్న దానిని పట్టించుకునే నాధుడే లేడా అని పరిసర గ్రామ ప్రాంత వాసులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ మార్గం గుండానే గాంధీనగర్, తోట పాలెం వాసులు బజారుకు నిత్యావసరాల కోసం కోసం నిత్యము తిరగాల్సిన అవసరం ఉంది. రాత్రి వేళల్లో ఆ కాలువ కనబడక మలుపు వద్ద గతంలో అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. అంతేకాకుండా ఈ రహదారి గాంధీనగర్, తోట పాలెం వాసులకు రైల్వే స్టేషన్ కు దగ్గర మార్గంగా ఉండడంతో ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఇక్కడ ఎప్పుడు ఇటువంటి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. కానీ ఏ అధికారి కూడా మరమ్మతులు చేయించాలని చూడటం లేదు. ఇకనైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కాలువకు మరమ్మతులు చేసి ప్రమాదాలను అరికట్టవలసిందిగా పరిసర ప్రాంత వాసులు కోరుతున్నారు.

# ప్రతి రైతు విధిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి

### మండల వ్యసాయాధికారి త్రీవేదిక



రామడుగు,(జనం రిపోర్టర్ ):భూసార పరీక్షలు ప్రతి ఒక్క రైతు తప్పక చేపించుకోవాలి అని తెలిపిన మండల వ్యసాయాధికారి త్రీవేదిక అన్నారు.రామడుగు మండలంలోని రామడుగు క్లస్టర్ పరిధిలో రామడుగు , దతోజీపేట్ మరియు కొరటపల్లి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఇన్చార్జి) సుమంజలి సోమవారం రైతుల పోలలో నుండి మట్టి నమూనాలను భూసార పరీక్షా కోసం సేకరించారు మండల వ్యవసాయఅధికారి గారు రైతులతో మాట్లాడారు.గత 20 రోజులుగా మట్టి నమూనాలను సేకరించడం జరుగుతుంది అని తెలుపుతూ,మట్టిని నమూనాలు సేకరించడం ఒక అత్యంత ముఖ్యమైన ప్రక్రియగా పరిగణించబడుతుంది, ఇది వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, మరియు మట్టి నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ప్రక్రియ ద్వారా మట్టిలోని రసాయనిక, భౌతిక విశ్లేషణ జరిపి, రైతులు, పరిశోధకులు, మరియు పర్యావరణ నిపుణులు సమగ్ర మరియు శాస్త్రీయ ఆధారాలను అందుకోవచ్చు. మట్టి నమూనాలను సేకరించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి .పంటల అభివృద్ధికి సహాయంమట్టిలో పోషకాలను, పీహెచ్ స్థాయిలను, మరియు నీటి నిల్వ సామర్థ్యాన్ని విశ్లేషించడం ద్వారా, రైతులు పంటల పెరుగుదలకు అనుకూలమైన పరిస్థితులను సృష్టించగలుగుతారు.రైతులు తమ పొలాలలో ఎలాంటి మార్పులు కావాలో తెలుసుకొని, సరిగ్గా చర్యలు తీసుకోవచ్చు.ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియొగం చేసుకొవాలి అని చెప్పారు.

# ఏపీ గ్రామ, వార్డు సచివాలయ నూతన కార్యవర్గ ఎన్నిక.







పొన్నూరు (జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పొన్నూరు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక సోమవారం నిడుబ్రోలు శివాలయం దేవస్థాన ఆవరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామ ,వా ర్డు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏర్పాటుచేసిన సభలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందించటంలో కీలకపాత్ర వశిస్తున్న సచివాలయ సిబ్బందికి పదోన్నతులు లేకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక యాప్ ల తో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు పనివారం పెరిగిందని రానున్న రోజుల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. గ్రామ వార్డు సచివాలయంలో తమ సమస్యలను రాష్ట్ర కార్యవర్గ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మధు పాల్గొన్నారు. అనంతరం పొన్నూరు నూతన కమిటీ కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా షేక్ ఇమ్రాన్, కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా షేక్ బాజీ బి, ఎన్ శ్రీకాంత్, టి ఆనందరావు, సంయుక్త కార్యదర్శిలు గా ఈ. అశోక్ కుమార్, సిహెచ్ వెంకటసుబ్బారావు, కోశాధికారిగా వి. సాయిరాం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్ష, సంయుక్త కార్యదర్శి అబ్దుల్ రజాక్, మధు అభినందించారు. కార్యక్రమంలో వార్డు, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ వీధిలో ముగ్గురు వ్యక్తులు

### మద్యం సేవించి, అకారణంగా సీసీ కెమెరను, ఆటో ధ్వంసం...

### విచారణ చేపట్టిన వన్ టౌన్ పోలీసులు...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 06.ఆదివారం హనుమాన్ నగర్ వీధిలో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి, అకారణంగా సీసీ కెమెరను, ఆటోను ధ్వంసం చేసినట్టుగా దరఖాస్తు రావడంతో దానిపైన కేసు నమోదు చేసిన...పోలీస్లు గోదావరిఖని వన్ టౌన్ పోలీసు ఆధ్వర్యంలో విచారణ చేపట్టడం జరిగింది. సీసీ కెమెరా ఆధారంగా ఆటోను, సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించడం జరిగింది. 1) తాండ్ర విశ్వతేజ 2)గడ్డం అరుణ్ కుమార్ 3)పట్ల సాయి తేజలు ధ్వంసం చేసినట్టుగా గుర్తించి వారిని అరెస్టు చేయడం జరిగింది. ఇందులో తాండ్ర విశ్వతేజ యొక్క శనివారం రోజు పుట్టినరోజు అయినందున పుట్టినరోజు ని పురస్కరించుకొని, ఆదివారం సాయంత్రం తన స్నేహితులైన అరుణ్ కుమార్, సాయి తేజ లకు పార్టీ ఇచ్చి, ముగ్గురు కలిసి మద్యం మత్తులో హనుమాన్ నగర్ వీధిలోని సీసీ కెమెరాలు, ఆటోను ధ్వంసం చేయడం జరిగింది.... ఈ సందర్భంగా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేస్తు ముఖ్యంగా యువతకు ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్నట్లయితే, వారి పైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు . తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అర్ధరాత్రి బయట తిరగకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు.

# పసి ప్రాణాన్ని బలి తీసుకుని వికారాబాద్ ప్రభుత్వ హాస్పిటల్..!!

### ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మృతికి కారణమైన డాక్టర్ అశోక్ లైసెన్స్ రద్దు చేయాలి..!!

### -ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వై గీత..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి ఒంటిగంట సమయంలో బాబుకు ఎక్కిళ్లు వచ్చాయని డాక్టర్ కు తెలియజేశాము డాక్టర్ అప్పుడే స్పందిస్తే బాబు బతుకుతుండే కానీ వస్తున్న అని కాలయాపన చేసి ఎంత సేపటికి రాకపోవడంతో బాబు మృతి చెందడాని మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన స్వప్న భర్త బిక్షపతి బాబు తల్లిదండ్రుల రోదనకు కారణమైన డాక్టర్ను సస్పెండ్ చేయాలి. రాత్రిపూట పోతే అటెండర్ తప్ప డాక్టర్లు ఎప్పుడు అందుబాటులో ఉండరు ఉన్న సిస్టర్ ల తోటే ట్రీట్మెంట్ చేపిస్తారు ఏదైనా అత్యవసరమైతే హైదరాబాద్ పొండి అని చేతులు దులుపుకోవడం తప్పిస్తే కనీస ట్రీట్మెంట్ కూడా చేయకుండా తప్పించుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రి అంటేనే నరకయాతన తలపిస్తున్న వికారాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ పరిస్థితులు ఎన్ని సంఘటనలు జరిగినా మారడం లేదు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్ల పైన చర్యలు తీసుకోవాలి.

# పాలసీ పేరుతో మోసపోయిన బాధితులు -పాలసీ దారుని నిలదీసిన సంబంధిత బాధితులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్ ): వికారాబాద్ మండల కేంద్రంలోని సామాన్య ప్రజలను మోసం చేస్తున్న సహారా ఇండియా పరివార్ డబ్బులు కట్టించుకొని డబ్బులు రావడం లేదని అడిగితే వస్తాయి కానీ లేట్ అవుతుందని చెప్పడం గత ఆరు నెలల నుంచి అడుగుతుంటే ఇదే సమాధానం రావడంతో బాధితులు అందులోకి దిగారు. మా డబ్బులు మాకు కావాలి. నిలదీయ వస్తాయి కానీ కొంత సమయం పడుతుందని తెలపడంతో సహారా లో డబ్బులు కట్టిన బాధితులు బొంకుడు మాటలు విని అవసరంలేదు మా డబ్బులు మాకు కావాలి అని నిలదీయగా మా ఆఫీస్ కు ఫోన్ చేస్తానని ఫోన్ చేయగా వారి మేనేజర్ ఫోన్ స్విచాఫ్ రావడంతో గ్రామస్తులు అతని పట్టుకొని లబోదిబో మంటున్న ప్రజలు. ఇలాంటి వారిని నమ్మొద్దు అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దాదాపు కేవలం నవపేట్ మండలంలోని 50 లక్షల వరకు వసూలు చేసిందని ప్రజలు తెలిపారు.

# సూపర్ స్టార్లు కాదు.. ఆడేవారినే జట్టులోకి తీసుకోవాలి : హర్భజన్ సింగ్



జట్టుల్లో సూపర్‌స్టార్ సంస్కృతికి స్వస్తి పలకాలని.. ప్రదర్శన ఆధారంగా జట్టును ఎంపిక చేయాలని మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐని కోరారు. పదేళ్ల తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోయింది. జట్టుల్లో సూపర్‌స్టార్ సంస్కృతికి స్వస్తి పలకాలని.. ప్రదర్శన ఆధారంగా జట్టును ఎంపిక చేయాలని మాజీ ఆఫ్ స్పిన్నర్ హర్భజన్ సింగ్ బీసీసీఐని కోరారు. పదేళ్ల తర్వాత టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోయింది. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ స్పందించాడు. యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. జట్టులో సూపర్ స్టార్ సంస్కృతి ఉందని.. తమకు సూపర్‌స్టార్లు వద్దని.. కేవలం మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు కావాలన్నాడు. జట్టు ఆట తీరును బాగుంటేనే రాణిస్తుందని.. సూపర్ స్టార్ అవ్వాలనుకునే వారు ఇంట్లోనే ఉండి.. ఆడుకోవాలని సూచించాడు. జూన్‌లో భారత్‌లో ఇంగ్లండ్ జట్టు పర్యటించనున్నది. అప్పటి వరకు ఏం జరుగబోతోంది.. టీమ్‌లో ఎవరుంటారు? ఎవరు ఉండరనే అంశంపై అందరూ చర్చిస్తున్నారని.. ఇది సాధారణ సమస్యేనని తాను నమ్ముతున్నానని హర్భజన్ పేర్కొన్నాడు.మంచి ప్రదర్శన చేసే ఆటగాళ్లు మాత్రమే జట్టులో ఉండాలని.. పేరు ప్రతిష్టల ఆధారంగా జట్టును ఎంపిక చేయొద్దని బీసీసీఐకి సూచించాడు. ఇదే చేయాలనుకుంటే.. కపిల్ దేవ్ సర్, అనిల్ భాయ్ (అనిల్ కుంబ్లే)లను తీసుకెళ్లాలని ఘాటుగా స్పందించాడు. బీసీసీఐ, సెలెక్టర్లు కఠినంగా వ్యవహరించాల్సి ఉందని.. సూపర్ స్టార్ యాటిట్యూడ్‌తో జట్టు ముందుకు సాగదని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌తో భారీ స్కోర్ సాధించడంలో విఫలమయ్యారు. ఆస్ట్రేలియా పర్యటనలో ఓటమితో భారత్ ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడే అవకాశాలను కోల్పోయింది. పేలవమైన ఫామ్‌తో సతమతమవుతున్న క్రికెటర్లు ఏ ఫార్మాట్‌లోనైనా ఆడి ఇంగ్లండ్ టెస్ట్ పర్యటనకు ముందు తమను తాము నిరూపించుకోవాలని.. ప్రదర్శన ఆధారంగానే జట్టును ఎంపిక చేయాలని హర్భజన్ సూచించాడు. అది విరాట్ అయినా.. రోహిత్ అయినా.. మరెవరైనా కావచ్చని చెప్పాడు.

# స్పోర్ట్స్ న్యూస్

## శుబ్‌మన్ గిల్‌పై 'వేటు'?..
# అతడికి ప్రమోషన్?

బోర్డర్- గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో చెత్త ప్రదర్శనతో విమర్శలు మూటగట్టుకుంటోంది టీమిండియా. ముఖ్యంగా బ్యాటింగ్ వైఫల్యం కారణంగా దాదాపు దశాబ్దం తర్వాత ఈ టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియాకు సమర్పించుకుంది. కంగారూ గడ్డపై 3-1తో ఓడి రిక్తహస్తాలతో స్వదేశానికి పయనమైంది.

### బౌలర్‌గా, కెప్టెన్‌గా రాణించి

ఇక ఆసీస్‌తో ఈ ప్రతిష్టాత్మక సిరీస్‌లో టీమిండియా కనీసం ఒక్క మ్యాచ్‌లోనైనా గెలిచిందంటే అందుకు కారణం జస్‌ప్రీత్ బుమ్రా నే. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో ఈ ఫాస్ట్‌బౌలర్ భారత జట్టును ముందుకు నడిపించాడు. పేసర్‌గా, కెప్టెన్‌గా రాణించి ఆసీస్ గడ్డపై టీమిండియాకు అతిపెద్ద టెస్టు విజయం(295 పరుగుల తేడాతో) అందించాడు.

### వెన్నునొప్పి వేధించినా

అయితే, ఆ తర్వాత రోహిత్ శర్మ తిరిగి వచ్చినా టీమిండియా ఇదే జోరును కొనసాగించలేకపోయింది. బ్యాటర్‌గా, సారథిగా రోహిత్ విఫలం కావడం తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో ఆఖరిదైన ఐదో టెస్టు నుంచి అతడు స్వచ్ఛందంగా తప్పుకోగా.. బుమ్రా మరోసారి పగ్గాలు చేపట్టాడు. వెన్నునొప్పి వేధించినా జట్టును గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశాడు. కానీ సిడ్నీ వేదికగా జరిగిన ఐదో టెస్టులో టీమిండియాకు భంగపాటు తప్పలేదు. మ్యాచ్‌తో పాటు సిరీస్‌లోనూ ఓటమిని చవిచూసింది. బుమ్రా లేకపోయి ఉంటే.. టీమిండియా ఆసీస్ చేతిలో 5-0తో వైట్‌వాష్‌కు గురయ్యేదని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడంటే.. ఈ సిరీస్‌లో అతడి ప్రాధాన్యం ఎంతటితో అర్థం చేసుకోవచ్చు.

### పూర్తిస్థాయి టెస్టు కెప్టెన్‌గా?

ఈ నేపథ్యంలో ఇప్పటికే పేస్ దళ నాయకుడిగా ఉన్న బుమ్రా.. త్వరలోనే పూర్తిస్థాయి టెస్టు కెప్టెన్‌గా పగ్గాలు చేపట్టనున్నాడనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో మరో ఆసక్తికర వార్త తెరమీదకు వచ్చింది. వన్డేల్లోనూ రోహిత్ వారసుడిగా బుమ్రా ఎంపికయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### గిల్‌పై వేటు.. బుమ్రాకు ప్రమోషన్?

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 సందర్భంగా రోహిత్ శర్మకు బుమ్రా డిప్యూటీగా వ్యవహరించనున్నట్లు సమాచారం. కాగా శ్రీలంక పర్యటన 2024 సందర్భంగా వన్డే, టీ20లలో యువ బ్యాటర్ శుబ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ). అయితే, ఏదేని కారణాల వల్ల రోహిత్ దూరమైతే.. గిల్ ఇప్పటికప్పుడు కెప్టెన్‌గా వ్యవహరించే పరిణతి సాధించలేదని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అందుకే బుమ్రాను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేయాలనే యోచనలో యాజమాన్యం ఉన్నట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం పేర్కొంది. ఇదిలా ఉంటే.. సిడ్నీ టెస్టు నుంచి రోహిత్ శర్మ తప్పుకొన్న తర్వాత.. వన్డే కెప్టెన్సీకి అతడు దూరం కానున్నాడనే వదంతులు వచ్చాయి. అతడి స్థానంలో హార్దిక్ పాండ్యాకు పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు వినిపించాయి.

### ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లు

కాగా చాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు టీమిండియా సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లు ఆడనుంది. ఇందులో భాగంగా ఐదు టీ20లు, మూడు వన్డేల్లో ఇంగ్లండ్‌తో తలపడనుంది. అయితే, ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కు బుమ్రా దూరంగా ఉండనున్నట్లు సమాచారం. వెన్నునొప్పి కారణంగా అతడు విశ్రాంతి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ-2025 మొదలుకానుంది. పాకిస్తాన్ ఈ మెగా వన్డే టోర్నీకి ఆతిథ్యం ఇస్తుండగా.. టీమిండియా మ్యాచ్‌లు మాత్రం తటస్థ వేదికైన దుబాయ్‌లో జరుగుతాయి. హైవోల్టేజీ పోరు భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగనుంది.






## ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ప్రకటన ఎప్పుడంటే?
# స్టార్ ప్లేయర్‌కు ఛాన్స్!

ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 ఫైనల్‌కు చేరడంలో విఫలమైన భారత జట్టుకు మరో కఠిన సవాలు ఎదురు కానుంది. పాకిస్తాన్, యూఈఏ వేదికలుగా హైబ్రిడ్ మోడల్‌లో జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో పాల్గోనేందుకు టీమిండియా సిద్ధం కానుంది. 50 ఓవర్ల ఫార్మాట్లో జరగనున్న ఈ మెగా ఈవెంట్‌లో టీమిండియా రన్నరప్ హోదాలో భారత్ బరిలోకి దిగనుంది. ఈ ఐసీసీ మెగా టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి షురూ కానుంది. టీమిండియా తమ మ్యాచ్‌లన్నీ దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో ఆడనుంది. ఈ మెగా టోర్నీలో భారత్ తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న దాయాది పాకిస్తాన్‌తో తలపడనుంది. ఇక ఈ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టు ప్రకటనకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది.

భారత జట్టు ప్రకటన ఎప్పుడంటే?

ఈ మెగా ఈవెంట్‌లో పాల్గోనే ఆయా దేశ క్రికెట్ బోర్డులు తమ జట్ల వివరాలను జనవరి 12 నాటికి ఐసీసీకి సమర్పించాలి. ఈ క్రమంలో బీసీసీఐ (%దీజజ×%) ఐసీసీ నిర్దేశించిన గడువుకు ఒక రోజు ముందు (జనవరి 11)న భారత జట్టును ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా నుంచి వచ్చినవెంటనే జట్టు ఎంపికకు కసరత్తులు మొదలు పెట్టనున్నట్లు సమాచారం. ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లకు, ఛాంపియన్స్ ట్రోఫీకి ఒకేసారి భారత జట్లను బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించినున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

కెప్టెన్‌గా రోహిత్ శర్మ.. అయ్యర్‌కు ఛాన్స్

కాగా ఈ మెగా టోర్నీలో భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మనే వ్యవహరించనున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. అదే విధంగా గత కొంతకాలంగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్న మహ్మద్ షమీ కూడా ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడనున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అంతకంటే ముందు స్వదేశంలో జరగనున్న ఇంగ్లండ్‌తో వైట్‌బాల్ సిరీస్‌లతో షమీ పునరాగమనం చేసే అవకాశముంది. ఇంగ్లీష్ జట్టుతో టీ20 లేదా వన్డే సిరీస్‌కు ఈ వెటరన్ ఫాస్ట్ బౌలర్‌ను ఎంపిక చేయనున్నట్లు వినికిడి. మరోవైపు మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు సైతం సెలక్టర్లు తిరిగి పిలుపునివ్వనున్నట్లు తెలుస్తోంది. అయ్యర్ ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో దుమ్ములేపుతున్నాడు. ఈ క్రమంలోనే సెలక్టర్లను అతడిని తిరిగి జట్టులోకి తీసుకోవాలని భావిస్తున్నారు

# గొప్ప గుర్తింపే... కానీ ఇక్కడితోనే ఆగిపోను!

**- :'ఖేల్‌రత్న' పై హాకీ స్టార్ హర్మన్‌ప్రీత్ సింగ్ - : ప్రపంచకప్ పతకమే తదుపరి లక్ష్యం :- సహచరులు తోడ్పాటు అద్భుతం**

అమృత్‌సర్ శివారు గ్రామంలోని రైతు బిడ్డ హర్మన్‌ప్రీత్ సింగ్. హాకీలో మేటి ఆటగాడిగా ఎదిగాడు. దశాబ్దాల తర్వాత ఒలింపిక్స్ చరిత్రలో వరుస పతకాలు సాధించిన జట్టును నడిపించిన అతన్ని ప్రతిష్టాత్మక 'మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న' అవార్డుకు ఎంపిక చేశారు. ఈసారి హర్మన్‌తో పాటు ప్రపంచ చెస్ చాంపియన్ గుకేశ్, ఒలింపిక్స్ 'డబుల్ ధమాకా' మనూ భాకర్ (షూటింగ్), పారాలింపిక్ చాంప్ ప్రవీణ్‌లను ఆ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తన హాకీ ప్రయాణం, ప్రతిష్టాత్మక అవార్డు సాఫల్యంపై హర్మన్ హర్షం వ్యక్తం చేశాడు.

న్యూఢిల్లీ: అత్యున్నత క్రీడా పురస్కారం 'మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న'కు ఎంపికైన భారత హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో ఇదో గొప్ప సాఫల్యమన్నాడు. అయితే ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డుతోనే మురిసిపోనని, కెరీర్‌లో మరెన్నో మైలురాళ్లు సాధించాలని ఉవ్విళ్లూరుతున్నట్లు చెప్పాడు.

టోక్యో%-%2020, పారిస్%-%2024 ఒలింపిక్స్‌లలో భారత హాకీ జట్టు వరుసగా కాంస్య పతకాలు సాధించింది. ఇందులో స్టార్ డ్రాగ్ ఫ్లికర్ హర్మన్ కీలక భూమిక పోషించాడు. భారత అత్యున్నత క్రీడా పురస్కారానికి ఎంపికైన హర్మన్ మీడియాతో తన ఆనందాన్ని పంచుకున్నాడు. ఆ విశేషాలు అతని మాటల్లోనే...

ఈ పయనం ఎంతో నేర్పింది

హాకీలో నా ప్రయాణం నాకెంతో నేర్పింది. ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. కొన్నింటా గెలిచాం. మరికొన్ని మ్యాచ్‌ల్లో ఓడాం. కానీ ఫలితాలేవైనా నాకన్నీ అవి అనుభవ పాఠాలే. కెరీర్ మొదలైన రోజే నేనెలా ఎలా మెరుగవ్వాలి. ఏం చేయాలని నా మనసుకు స్వీయ లక్ష్యాన్ని పెట్టుకున్నాను. ఇప్పుడు జట్టుగా... సహచరులతో కలిసికట్టుగా విజయవంతమైనందుకు చాలా సంతోషంగా ఉంది. ఒలింపిక్స్ పతకాల్లో, నా 'ఖేల్‌రత్న'లో సహచరుల అండదండలున్నాయి.

### ప్రపంచకప్ పతకమే లక్ష్యం

హాకీలో అడుగు పెట్టిన 2014 నుంచి ఇప్పటి వరకు ప్రతీ మ్యాచ్‌ను అస్వాదించాను. విజయానుభూతిని అనుభవించాను. ఓటమిని జీర్ణించుకున్నాను. ఇలా నేనెంచుకున్న క్రీడలో ప్రతీక్షణం సంతృప్తికరంగానే గడిచింది. అయితే ఇప్పుడు నా ప్రధాన లక్ష్యం ప్రపంచకప్ పతకమే! బెల్జియంలో వచ్చే ఏడాది జరిగే ఈవెంట్‌లో భారత్‌ను సన్నద్ధం చేయడానికి తగిన సమయం లభించింది. ఒలింపిక్స్‌లో స్వర్ణం, మేజర్ టోర్నీల్లో విజయాలే మా జట్టు లక్ష్యాలు. దీనికోసం ఒక్కోఅడుగు ముందుకు వేయాల్సి ఉంటుంది.

### ఇప్పుడప్పుడే రిటైర్మెంటా?

ఇప్పుడైతే దృష్టంతా ఆటపైనే ఉంది. రిటైర్మెంట్‌కు చాలా సమయం ఉంది. ప్రపంచకప్, ఆసియా క్రీడలు, ఒలింపిక్స్‌లలో స్వర్ణాలు మిగిలే ఉన్నాయి. జట్టును పరిస్థితులకు తగ్గట్లుగా తయారు చేసి మేజర్ ఈవెంట్లలో గట్టి ప్రత్యర్థిగా బరిలోకి దించే కసరత్తు నిరంతరం చేస్తూనే ఉంటాం. ముఖ్యంగా మ్యాచ్‌ల్లో టీమ్ కాంబినేషనే అత్యంత కీలకమవుతుంది. గెలిచినపుడు పొంగిపోయినట్లే ఓడినపుడు కుంగిపోకుండా ఎక్కడ లోపం జరిగిందో దృష్టిపెట్టి అధిగమించాల్సి ఉంటుంది.




## టీమిండియాతో ఎప్పుడూ సవాలే..
# కానీ కలిసికట్టుగా పోరాడం: కమ్మిన్స్




సిడ్నీ వేదికగా టీమిండియాతో జరిగిన ఐదో టెస్టులో 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో ఐదు మ్యాచ్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియా పదేళ్ల తర్వాత తిరిగి బీజీటీని రిటైన్ చేసుకుంది. చివరగా 2014-15లో మైఖల్ క్లార్క్ సారథ్యంలో? ఆసీస్ విజేతగా నిలవగా.. మళ్లీ ఇప్పుడు ప్యాట్ కమ్మిన్స్ కెప్టెన్సీ బీజీటీ టైటిల్‌ను కంగారులు దక్కించుకున్నారు. కాగా ఆఖరి మ్యాచ్‌లో ఆసీస్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. తొలుత బౌలింగ్‌లో సత్తాచాటిన కమ్మిన్స్ సేన.. బ్యాటింగ్‌లో కూడా దుమ్ములేపింది. భారత్ విధించిన 162 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆసీస్ కేవలం 4 వికెట్లు కోల్పోయి చేధించింది. ఈ విజయంతో తమ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను ఆస్ట్రేలియా ఖారారు చేసుకుంది. జూన్ 11 నుంచి లార్డ్స్ వేదికగా ప్రారంభం కానున్న డబ్ల్యూటీసీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ఇక ఈ విజయంపై మ్యాచ్ అనంతరం ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ స్పందించాడు. "బోర్డర్%-%గావస్కర్ ట్రోఫీ' తిరిగి చేజిక్కించుకోవడం ఆనందంగా ఉంది. మా జట్టులో చాలా మంది ఇంతవరకు ఈ ట్రోఫీ నెగ్గలేదు. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చ లేకపోయాం. ఆ తర్వాత కలిసికట్టుగా రాణించడం బాగుంది. జట్టులోని ప్లేయర్ల మధ్య మంచి అనుబంధం ఉంది. ఈ సిరీస్ ద్వారానే అరంగేట్రం చేసిన ముగ్గురు కొత్త ఆటగాళ్లు విభిన్న పరిస్థితుల్లో మెరుగైన ఆటతీరు కనబర్చారు. నా కెరీర్‌లో ఇది చాలా ఇష్టమైన ట్రోఫీ. సిరీస్ కోసం బాగా సన్నద్ధమయ్యా. భారత్ వంటి ప్రత్యర్థితో తలపడటం ఎప్పుడూ సవాలే" అని పోస్ట్? మ్యాచ్ ప్రేజెంటేషన్‌లో కమ్మిన్స్ పేర్కొన్నాడు.

# థాయిలాండ్‌లో కీర్తి సురేష్.. హనీమూన్ ఫోటోస్ చూస్తే షాక్ అవ్వాల్సిందే!







కీర్తి సురేష్ ప్రస్తుతం తన భర్త ఆటోనితో కలిసి థాయిలాండ్‌లో హనీమూన్ ఎంజాయ్ చేస్తుంది. ఈ బ్యూటీ తన హనీమూన్‌కు సంబంధించిన ఫోటోలు తన ఇన్ స్టాలో పోస్ట్ చేయడంతో అవి తెగ వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం చిత్రల్లో నటిస్తూ చాలా బిజీ అయిపోయింది. అంతేకాకుండా 2024 డిసెంబర్‌లో తన చిన్ననాటి మిత్రుడు ఆంటోని థట్టిల్‌ను వివాహం చేసుకొని ఫ్యాన్స్‌ను సర్ ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే.అందాల ముద్దుగుమ్మ కీర్తి సురేష్ గురించి ఎంత చెప్పినా తక్కువే, అందం అభినయం ఈ అమ్మడు సొంతం. నేను శైలజ సీనిమాతో టాలీవుడ్ అభిమానుల మనసు దోచుకున్న ఈ చిన్నది, మహానటి సావిత్రి పాత్రలో ఒదిగిపోయి, టాలీవుడ్ ఈ తరం మహానటిగా మంచి పేరు సంపాదించుకుంది.ప్రస్తుతం ఈ బ్యూటీ తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం చిత్రల్లో నటిస్తూ చాలా బిజీ అయిపోయింది. అంతేకాకుండా 2024 డిసెంబర్‌లో తన చిన్ననాటి మిత్రుడు ఆంటోని థట్టిల్‌ను వివాహం చేసుకొని ఫ్యాన్స్‌ను సర్ ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే.కీర్తి, తన ప్రియుడు ఆంటోని 2016 నుంచి ప్రేమిస్తున్నాను, అప్పటి నుండే మేము ఇద్దరం ప్రేమలో ఉన్నాము, తర్వాత కుటుంబ సభ్యులకు మా విషయం చెప్పి, వారి అంగీకారంతో డిసెంబర్12న మూడు ముళ్ల బంధంతో ఒకటయ్యామని తెలిపిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ప్రస్తుతం కీర్తి తన భర్త ఆంటోనితో కలిసి థాయిలాండ్‌లో హనీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ బ్యూటీ తన ఇన్ స్టాగ్రామ్‌లో తాను థాయిలాండ్‌లోని ఫుకెట్‌లో ఉన్న తన ఫోటోలను అభిమానులతో పంచుకున్నారు. ఇక కీర్తి సరేష్ ఇటీవల బాలీవుడ్‌లో హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీ డిసెంబర్‌లో విడుదలై అనుకున్న స్థాయిలో అభిమానుల మనసు దోచుకోలేక పోయింది.




# లైకా Vs శంకర్ ఇష్యూ..
## 'గేమ్ ఛేంజర్'కు బ్రేకులు..?

ఎస్. శంకర్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం "గేమ్ ఛేంజర్". మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాని టాలీవుడ్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్నారు. సంక్రాంతి స్పెషల్ గా జనవరి 10వ తేదీన ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేసుకున్నారు. మరో నాలుగు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు వస్తుందనుకుంటున్న తరుణంలో ఈ సినిమాకి చిక్కులు వచ్చాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. సినిమా విడుదలకు లైకా సంస్థ అడ్డంకులు సృష్టించే ప్రయత్నం చేస్తోందని వార్తలు వస్తున్నాయి. 'గేమ్ ఛేంజర్' సినిమాని పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. తమిళంలో ఎస్‌విసి మరియు ఆదిత్య రామ్ మూవీస్ కలిసి విడుదల చేస్తున్నాయి. అయితే తమిళనాడులో విడుదలను నిలిపివేయాలని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తాజాగా తమిళ నిర్మాతల మండలిని సంప్రదించినట్లు తెలుస్తోంది. దర్శకుడు శంకర్ తమ బ్యానర్ లో 'ఇండియన్ 3' చిత్రాన్ని పూర్తి చేసే వరకూ ఆయన మరో సినిమా విడుదల చేయకుండా ఆపాలని డిమాండ్ చేస్తున్నట్లుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. 'భారతీయుడు' సీక్వెల్ విషయంలో డైరెక్టర్ శంకర్, లైకా ప్రొడక్షన్స్ మధ్య వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. తమ సినిమాని పూర్తి చేసే వరకూ 'గేమ్ చేంజర్' చేయడానికి వీల్లేదంటూ లైకా టీం కోర్టుకు వెళ్లడంతో, రామ్ చరణ్ చిత్రంతో పాటుగా 'భారతీయుడు 2' మూవీని ఫినిష్ చేసారు శంకర్. గతేడాది రిలీజైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాన్ని చవిచూసింది. నిర్మాతలకు భారీ నష్టాలను మిగిల్చింది. అయినా సరే దీనికి మూడో భాగాన్ని ప్రకటించారు. ఇప్పటికే దాదాపు షూటింగ్ మొత్తం పూర్తయింది. అయితే 'భారతీయుడు 3' మిగిలిన పెండింగ్ పోర్షన్ షూటింగ్ కంప్లీట్ చేసే వరకూ, తమిళనాట 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని రిలీజ్ చేయకూడదని లైకా నిర్మాతలు మెలిక పెడుతున్నారని తెలుస్తోంది. ఈ విషయంలో ఇరు వర్గాల మధ్య చర్చలు జరుగుతున్నాయని టాక్ నడుస్తోంది. 'గేమ్ ఛేంజర్' సినిమాను ఆపడానికి లైకా ప్రొడక్షన్స్ ప్రయత్నిస్తున్నప్పటికీ, చట్టపరంగా వారి వాదన నిలబడటానికి అవకాశం లేదని విశ్లేషకులు అంటున్నారు. లైకా నుంచి ఇటీవల కాలంలో వచ్చిన చిత్రాల ఫలితాలతో బయ్యర్లు తీవ్రంగా నష్టపోయారు. దీనికి తోడు పొంగల్ కి విడుదల చేస్తామని చెప్పిన 'విదా ముయార్చి' సినిమాని చివరి నిమిషంలో వాయిదా వేసుకున్నారు. ఈ నిర్ణయంతో ఇప్పటికే లైకా పై తమిళనాడులోని ఎగ్జిబిటర్లు అసంతృప్తిగా ఉన్నారు. కోలీవుడ్ లో సంక్రాంతి సీజన్ లో రిలీజయ్యే పెద్ద సినిమా 'గేమ్ ఛేంజర్' ఒక్కటే. కాబట్టి ఇప్పుడు షెడ్యూల్ ప్రకారం శంకర్ సినిమాని థియేటర్లలో విడుదల చేయకుండా ఆపడానికి ప్రయత్నిస్తే, ఎగ్జిబిటర్ల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోవలసి ఉంటుంది. మరి ఈ వివాదంలో తమిళ నిర్మాతల సంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.



# అనిల్ తర్వాతి సినిమా ఆయనతోనే..
## డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్..

సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న దర్శకుడు అనిల్ రావిపూడి.. తర్వాతి సినిమాపై అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా విడుదలైన తర్వాత చిరంజీవితో కలిసి ఆయనకు ఎలాంటి కథ కావాలనే విషయాన్ని మాట్లాడి.. దానికి తగ్గట్టుగా కథను సిద్ధం చేసే పనిలో ఉంటామని అనిల్ రావిపూడి తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. '35 చిన్న కథ కాదు' సినిమాలో నటించి మెప్పించిన యువ నటుడు విశ్వదేవ్ రాచకొండ. తాజాగా ఈయన హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'నీలి మేఘశ్యామ' నేరుగా ఓటిటిలోకి రాబోతుంది. 'నీలి మేఘశ్యామ' సినిమాను ఆహాలో విడుదల చేస్తున్నారు. మీతో ఎప్పటికీ నిలిచిపోయే ప్రేమ, ఎమోషన్స్‌కు సంబంధించి విభిన్నమైన షేడ్స్ ఉన్న నీలి మేఘశ్యామ జనవరి 9 నుంచి ఆహాలో ప్రీమియర్ కాబోతోంది అంటూ అధికారిక సమాచారం ఇచ్చారు. దర్శకుడు విజయ్ కనకమేడల తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ మూవీ 'భైరవం'. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. ఈ సినిమాలో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ నటిస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ సినిమా నుంచి 'ఓ వెన్నెల' అనే పాటను విడుదల చేసారు న్యాచురల్ స్టార్ నాని. 'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న హీరో కిరణ్ అబ్బవరం నెక్ట్స్ సినిమాతో సిద్ధమవుతున్నారు. ఈయన ప్రధాన పాత్రలో నటిస్తున్న 'దిల్ రుబా' టీజర్ విడుదలైందిప్పుడు. ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ మధ్యే షూటింగ్ పూర్తి చేసుకున్న దిల్ రుబా టీజర్ విడుదలైందిప్పుడు. రుక్సర్ థిల్లన్ ఇందులో హీరోయిన్. బాలకృష్ణ హీరోగా బాబీ తెరకెక్కిస్తున్న మాస్ ఎంటర్‌టైనర్ డాకు మహారాజ్ సినిమా జనవరి 12న విడుదల కానుంది. ఈ చిత్ర ప్రీ2024 %డి% రిలీజ్ ఈవెంట్ అమెరికాలోమెరి ఘనంగా జరిగింది. ఈ క్రమంలోనే బాలయ్య అమెరికా వెళ్లారు. అక్కడ ఆయనకు అభిమానుల నుంచి ఘన స్వాగతం లభించింది.

# 'సంక్రాంతికి వస్తున్నాం' క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

ద విక్టరీ వెంకటేష్, బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "నన్ను పోలీసర్ ఆఫీసర్ పాత్రలో చూడటం ఆడియన్స్‌కి కూడా ఓ కొత్త అనుభూతినిస్తుంది. మొదటిసారి ఇందులో యాక్షన్ సీక్వెన్స్ లు చేశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. గత ఏడాది సంక్రాంతికి గుంటూరు కారం సినిమా రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ అవుతుండడం చాలా ఆనందంగా వుంది. హీరో -వెంకటేష్‌తో వర్క్ చేయడం సూపర్ ఎక్స్‌పీరియన్స్. ఆయనలో ఎప్పుడూ ఒక ఆనందం కనిపిస్తుంటుంది. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. అనిల్, వెంకీది సూపర్ హిట్ కాంబినేషన్. -ఐశ్వర్య రాజేష్‌తో కలసి పని చేయడం హ్యాపీగా అనిపించింది. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. -నేను నటించిన సినిమాలో అన్ని పాటలు సూపర్ హిట్ కావడం ఇదే తొలిసారి. గోదారి గట్టు సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. తర్వాత నా పేరు 'మీను' మీద వచ్చిన పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది. అలాగే బ్లాక్‌బస్టర్ పొంగల్ సాంగ్‌కి కూడా మంచి స్పందన వచ్చింది. భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మ్యూజిక్ ఎలా అయితే బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో సినిమా కూడా అలానే బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. -అనిల్ కామెడీ టైమింగ్ అద్భుతం. కామెడీ తీయడం అంత సులభం కాదు. సీన్‌ను బాగా చేయడంలో అనిల్ ఆలోచనలు చాలా అద్భుతంగా వుంటాయి. నేను కామెడీ చేయడం ఫస్ట్ టైం. 'సంక్రాంతికి వస్తున్నాం' %-% క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. అన్ని ఎమోషన్స్ ఉంటాయి. -దిల్ రాజు ప్రొడక్షన్‌లో ఈ సినిమా చేయడం అద్భుతమైన అనుభవాన్నిచ్చింది. -ఇక ప్రస్తుతం నవీన్ పోలిశెట్టితో ఒక సినిమా చేస్తున్నాను. మరో రెండు సినిమాలు మేకర్స్ ప్రకటిస్తారు"అని అన్నారు.



# సాయి పల్లవి మ్యాజిక్ అంటే ఇదే..!



డ్యాన్స్ కూడా నటించడం లో భాగమే అని కొందరు కథానాయికలను చూస్తే అర్థమవుతుంది. అందులో ముఖ్యంగా సాయి పల్లవి లాంటి వారిని చూస్తే అది నిజమే అనిపిస్తుంది. తన సహజ నటనతో ఆకట్టుకుంటూ యూత్ ఆడియన్స్ మనసులు కొల్లగొట్టేస్తున్న అమ్మడు డ్యాన్సుల్లో కూడా అదరగొట్టేస్తుంది. సాయి పల్లవి సినిమాలో ఉంది అంటే ఒక సూపర్ డ్యాన్స్ సాంగ్ ఉండాల్సిందే. అలాంటి క్రేజ్ తెచ్చుకున్న అమ్మడు ఎప్పటికప్పుడు తన మార్క్ చూపిస్తూ వస్తుంది. లేటెస్ట్ గా నాగ చైతన్య తండేల్ సినిమాలో నమ శివాయ సాంగ్ తో మరోసారి దుమ్ము దులిపేసింది. అసలే పూనకాలు తెప్పించే సాంగ్.. అందులో సాయి పల్లవి డ్యాన్స్.. ఇంకేం కావాలి చెప్పండి. తన ప్రత్యేకమైన డ్యాన్స్ పర్ఫార్మెన్స్ తో సాయి పల్లవి చేసే మ్యాజిక్ నెక్ట్ లెవెల్ లో ఉంటుంది. తండేల్ లో నమ శివాయ సాంగ్ చూస్తే అది నిజమే అనిపిస్తుంది. నమ శివాయ సాంగ్ లో దేవి మ్యూజిక్ తో రెచ్చిపోతే ఆ సంగీతానికి సాయి పల్లవి డ్యాన్స్ తో అదరగొట్టేసింది. ఈ ఒక్క సాంగ్ అది కూడా సాయి పల్లవి డ్యాన్స్ చూసేందుకైనా రిపీటెడ్ ఆడియన్స్ వస్తారనిపించేలా అమ్మడి పర్ఫార్మెన్స్ ఉంది. ఈ మధ్య సినిమాలో ఏదైనా ఒక హైలెటెడ్ బ్లాక్ ఉంటే చాలు సినిమా సూపర్ హిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో తండేల్ సినిమాలో ఈ శివయ్య సాంగ్ ఫ్యాన్స్ కి కామన్ ఆడియన్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చేలా ఉంది. ఆల్రెడీ తండేల్ సినిమా నుంచి వచ్చిన బుజ్జి తల్లి సాంగ్ చార్ట్ బస్టర్ కాగా మళ్లీ నమ శివాయ సాంగ్ మరో సూపర్ హిట్ సాంగ్ గా నిలిచింది. చందు మొండేటి డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో నాగ చైతన్య కూడా కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇస్తున్నట్టు అనిపిస్తుంది. సాయి పల్లవిని మ్యాచ్ చేస్తూ డ్యాన్స్ చేయడం అన్నది మామూలు విషయం కాదు. అందులో చైతన్య కూడా చాలా కష్టపడినట్టు అనిపిస్తుంది. ఆల్రెడీ బుజ్జి తల్లి సాంగ్ తో తండేల్ మీద ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడగా ఇప్పుడు ఈ సాంగ్ ని కూడా దేవి శ్రీ తన విజృంభన చూపించాడు. సో రిలీజ్ కు ముందే సాంగ్స్ తోనే తండేల్ అదరగొట్టేస్తుండగా ఇక సినిమా రిలీజ్ అయితే రికార్డులకు కేరాఫ్ అడ్రస్ గా మారేలా ఉంది. నమ శివాయ సాంగ్ తో తండేల్ వైబ్ డబుల్ అయ్యింది. శివరాత్రికి సినిమా వస్తుండగా బ్లాక్ బస్టర్ పక్కా అన్నట్టుగా అక్కినేని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు.




EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com